# కరీంనగర్ వార్త

మంగళవారం 1, నవంబర్ 2022 | 16 పేజీలు




## ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నాం

జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



2లో...




2 లో...

# ప్రమాదపుటంచున సిరుల సెస్

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** సహకారానికి అపకారం పొంచి ఉంది.. సిరులు కురిపిస్తున్న సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్)లో ఇంటి దొంగలతో కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాకే తలమానికమైన సెస్‌లో జరుగుతున్న పరిణామాలు వినియోగదారులు జీర్ణించుకోలేకపోతున్నారు. దశాబ్దాలుగా మెరుగైన సేవలతో ఖ్యాతి గడించిన సెస్ ఉనికి రానురాను ప్రశ్నార్థకంగా మారుతోంది. కొంత మంది పాలకవర్గ సభ్యులు, ఉద్యోగులు అవినీతి అక్రమాలకు పాల్పడుతుండడంతో సంస్థ ప్రతిష్ట మసకబారుతుంది. పాలకవర్గ సభ్యులుగా ఎంపికైనా తరువాత కొంత మంది బినామీ పేర్లతో కాంట్రాక్ట్‌లు పొంది లక్షల రూపాయలు సంపాదించారు. గత 50 సంవత్సరాలకు పైగా సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) దేశంలోని విద్యుత్ రంగానికి తలమానికంగా నిలుస్తోంది.

- భయట పడుతున్న అవినీతి అక్రమాలు
- ఇంటి దొంగలతో మంటగలుస్తున్న ప్రతిష్ట
- సంస్థ ఉద్యోగుల్లో గ్రూపులు... విభేదాలు
- ఒకరిపై ఒకరు ఆరోపణలు, విమర్శలు
- ఫేక్ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు
- సంస్థకు కోట్లాది రూపాయల శాశ్వత ఆస్తులు



2 లో...

# రహదారిపైనే ధాన్యం కుప్పలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** రైతులు పండించేందుకు, విక్రయించేందుకు కష్టాలు తప్పడం లేదు. వరి ధాన్యంను అరబెట్టుకునేందుకు కల్లాలు లేక రోడ్ల పైనా పోసే పరిస్థితి నెలకొంది. ప్రతిసారి కల్లాలు లేక రైతులు వరి ధాన్యం కుప్పలను కేంద్రాల వద్ద లేక రోడ్ల పైనా పోసుకుంటున్నారు. రోడ్డు వెంట వెళ్లె వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రాత్రి వేళల్లోన ప్రమాదాలు చోటుచేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ఈజీఎస్ నిధుల ద్వారా రైతులు తమ పంట పొలాల వద్దనే కల్లాలు నిర్మించుకునే ఆవకాశం ఉన్నప్పటికి, కొత్త నిబంధనల మేరకు రైతులు నిర్మాణాలకు ఆసక్తి చూపడం లేదు. దీంతో కోనరావుపేట మండలంలో కల్లాల నిర్మాణం అంతంతా మాత్రంగానే ఉన్నాయి. దానికి తోడు ప్రభుత్వం నిర్మాణాలు కొత్త నిబంధనలు తీసుకరావడంతో నిర్మాణాలు నిలిచిపోయాయి. ఈ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు వరి ధాన్యం కుప్పల వద్దనే పడిగాపులు పడే పరిస్థితి నెలకొంది.

- తరచు ప్రమాదాలకు జరుగుతున్న వైనం
- రాత్రి వేళల్లో వాహనదారుల ఇబ్బందులు
- ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- కేంద్రాల వద్దనే రైతుల పడిగాపులు
- నిర్మాణాలకు నోచుకోని కల్లాలు

## ఎన్‌క్వాస్ గుర్తింపు వచ్చేలా కృషి చేయాలి

**వేములవాడ, ప్రభాతవార్త :** జిల్లాలోని పిహెచ్‌సిలకు ఎన్‌క్వాస్ (నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్) గుర్తింపు వచ్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2 లో..



2వ పేజీలో...

## దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ పాటు పడాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. సోమవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖ అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రమాదపుటంచున సిరుల సెస్

మొదటి పేజీ తరువాయి...

వ్యవసాయాభివృద్ధి... గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా సిరిసిల్లలో సెస్‌ను 1970 నవంబర్ ఒకటిన నెలకొల్పారు. గ్రామీణ విద్యుదీకరణ సంస్థ ఆశలు, ఆశయాలను నేరవేర్చి అగ్రగామిగా నిలిచి దేశవ్యాప్తంగా గుర్తింపును పొందింది. అలాంటి సెస్‌లో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా భయటపడుతున్నాయి. కొంత మంది ఉద్యోగులతో సంస్థకు చెడ్డపేరు వస్తుంది. పాలకవర్గాలు ఉన్న సమయంలో కొంత మంది డైరెక్టర్‌లు బినామీ పేర్లతో కాంట్రాక్టులు తీసుకుని సంస్థకు నష్టం వాటిల్లేలా వ్యవహరించారు. కొంత మంది ఉద్యోగులు కోట్లాది రూపాయలు సంస్థకు లెక్కలు చెప్పకపోవడంతో నోటీసులు కూడ జారీ చేసిన స్పందన లేకపోవడం విశేషం. సంస్థలో పని చేస్తోన్న ఉద్యోగుల్లో రెండు గ్రూపులుగా విడిపోవడంతో సంస్థలో జరుగుతున్న అవినీతి అక్రమాలు భయటకు వస్తున్నాయి. కొత్తగా విద్యుత్ లైన్ వేయడానికి సంస్థ నుంచి సంబందిత ఏఈలకు కొత్త స్థంబాలు, వైరు తదితర సామాగ్రిని అందిస్తుంటారు. ఒక మండలంలో రెండు లేక మూడు సంవత్సరాలు పని చేసిన తరువాత బదిలీ అవుతుంటారు. ఇలా బదిలీ జరిగిన సమయంలో సంబందిత ఏఈలు విద్యుత్‌కు సంబందించిన సామాగ్రి లెక్కలను అధికారులకు అందించాల్సి ఉంటుంది. అలా కాకుండ ఇద్దరు ఉద్యోగులు సుమారు 4 కోట్లకు సంబందించిన లెక్కలు ఐదారు సంవత్సరాలు గడుస్తున్న చూపించడం లేదు. విద్యుత్ సామాగ్రికి సంబందించిన లెక్కలు చెప్పాలని నోటీసులు కూడ జారీ చేశారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. 2019లో జరిగిన 149 మంది ఉద్యోగుల క్రమబద్దీకరణలో అక్రమ వసూళ్లకు పాల్పడి కొంత మంది ఫేక్ సర్టిపికేట్లతో ఉద్యోగాలు పొందినట్లు సంస్థ విచారణలో తేలింది. ఇటీవల ఫేక్ సర్టిపికేట్లతో ఉద్యోగంలో చేరిన కొంతమందిని అధికారులు సస్పెండ్ చేశారు. అలాగే కారుణ్య నియామకాల్లో అవినీతి జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇద్దరు ఉద్యోగులు మృతిచెందిన తరువాత వారి కుమారులకు సంత్సరాల తరువాత ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. కొంతమంది పాలకవర్గ సభ్యులు బినామీ పేర్లతో కాంట్రాక్టులు ఇటు ఉద్యోగులు కొంత మంది అవినీతి అక్రమాలకు పాల్పడుతుండడంతో సెస్ సంస్థ నిర్వీర్యం అవుతుంది. గ్రామాలలో అసిస్టెంట్ హెల్పర్‌లుగా పని చేస్తోన్న వారిని అక్కడి గ్రామ పంచాయితీ తీర్మాణం చేసి పంపితే పర్మినెంట్ చేయడం జరుగుతుంది. పరీక్షలు పెట్టి నియామాకం చేయాల్సి ఉన్నప్పటికి పంచాయితీల తీర్మాణంతో డబ్బులు తీసుకుని పర్మినెంట్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అలాగే సంస్థలో నిబందనలు పాటించకుండ ప్రమోషన్‌లు, నియామాకాలు జరుగుతున్నాయి. ప్రధానంగా విద్యుత్ బోర్డులో కంటే అధికంగా అంటే రెండింతలు సెస్ పరిధిలో సామాగ్రికి వసూల్ చేస్తున్నట్లు వినియోగదారుల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అదనంగా ఉన్న సిబ్బంది ద్వారా విద్యుత్ బిల్లులను తీసుకోవాల్సి ఉన్నప్పటికి ప్రైవేట్ వ్యక్తులకు కాంట్రాక్ట్ ఇచ్చి లక్షల రూపాయలు వృథా చేస్తున్నారు. సంస్థలో సిబ్బంది ఒకే దగ్గర సంవత్సరాలుగా పని చేస్తూ సంస్థను కొల్లగొడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా వరుసగా సెస్‌లో అవినీతి అక్రమాలు వెలుగు చూస్తుండడంతో సెస్ పరిస్థితి నానాటికి దిగజారిపోతుంది. సెస్‌కు అవసరమైన విద్యుత్ సామాగ్రిని కూడ అత్యధిక దరలకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో రెండు మున్సిపాలిటీలు సిరిసిల్ల, వేములవాడతో పాటు తంగళపల్లి, ముస్తాబాద్,




ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ఇల్లంతకుంట, వేములవాడ రూరల్, బోయినపల్లి, చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి మండలాలకు సెస్ విద్యుత్ సేవలను అందిస్తోంది. జిల్లాలో 255 గ్రామాలు, రెండు మున్సిపాలిటీలున్నాయి. సెస్ సంస్థలో సుమారు 2.70 లక్షల మంది సభ్యులున్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించే వారు 1.60 లక్షల మంది ఉన్నారు. నెల నెలా విద్యుత్ వినియోగం 14.70 కోట్లు, ప్రతి నెలా12.50 కోట్లు విద్యుత్ బిల్లులు వస్తాయి. సంస్థలో 372 మంది సిబ్బంది ఉండగా ప్రతి నెలా 2.60 కోట్లు జీతాల రూపేనా ఖర్చు చేస్తున్నారు. సంస్థకు సుమారు 200 కోట్లకు పైగా శాశ్వత ఆస్తులున్నాయి. జిల్లాలో వినియోగదారులకు మంచి విద్యుత్ సేవలందిస్తున్న సెస్‌ను కాపాడి మొత్తం ప్రక్షాళన చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా మంత్రి కెటిఆర్ సెస్‌పై ప్రత్యేక దృష్టి సారించి సెస్‌ను బతికించాలని ప్రజలు కోరుతున్నారు.

**నోటీసులు ఇచ్చాం..రికవరీ చేస్తాం..: సెస్ ఎండి రామకృష్ణ**



సంస్థ పరిధిలో ఇద్దరు ఏఈలకు విద్యుత్ సామాగ్రి లెక్కలు చెప్పాలని ఇప్పటికే నోటీసులు జారీ చేయడం జరిగింది. త్వరలోనే విద్యుత్ సామాగ్రికి సంబందించిన లెక్కలు చూసి తప్పు చేసినట్లు తేలితే రికవరీ చేస్తాం. విద్యుత్ లైన్‌కు సంబందించి సుమారు 4 కోట్ల లెక్కలు అందించాల్సి ఉంది. సంస్థ పరువు తీసే విదంగా ఉద్యోగులు వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంస్థలో ఎవరు తప్పు చేసిన తప్పని సరిగా చర్యలు ఉంటాయి.

**వినియోగదారులకు ఉపాయోగం లేకుం పోయింది..: పౌరసంక్షేమ ప్రతినిధి బియ్యంకార్ శ్రీనివాస్**



సెస్ సంస్థలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలతో వినియోగదారులకు ఎలాంటి ఉపాయోగం లేకుండ పోయింది. కొంత మంది సెస్ పాలకవర్గ సభ్యులు, ఉద్యోగులు లాభం పొందుతూ సంస్థను ఆర్థికంగా నష్ట పరుస్తున్నారు. సెస్‌లో వస్తున్న అవినీతి ఆరోపణలు సంస్థ ప్రతిష్ట దిగజారిపోయింది. ఎన్‌పిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్‌లో సెస్‌ను కలుపాలని డిమాండ్ చేశారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాల్సిన సంస్థలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పోరాటం కూడ చేస్తున్నాం.

# కానరాని కల్లాలు

మొదటి పేజీ తరువాయి...

వరి పంటను కోసిన వెంటనే పొలం వద్దనే ఉన్న కల్లం వద్ద ఆరబోసుకోని, తెమ రాగానే కేంద్రానికి తీసుకవచ్చేందుకు కల్లాలు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. మొదట రైతుల కల్లాలు నిర్మించుకునేందుకు అవగహన లేకపోవడంతో రైతులు ముందుకు రాలేదు. అయినప్పటికి అధికారులు సదస్సుల ద్వారా అవగహన కల్పించడంతో కొంత మంది మాత్రమే కల్లాల నిర్మాణాలు చేపట్టారు. మహాత్మ గాంధీ జాతీమ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 50 చదరపు మీటర్ల కల్లానికి రూ.58 వేలు,60 చదరపు మీటర్ల కల్లానికి రూ.68 వేలు, 75 చదరపు మీటర్ల కల్లానికి రూ.85 వేల నిధుల వ్యవయాన్ని ప్రభుత్వం మంజూరు చేస్తుంది.ఎస్సీ,ఎస్టీల రైతులకు పూర్తిగా సబ్సిడీ పై ప్రభుత్వం నిధులు మంజూరుచేయగా, బీసీ,ఓసీ రైతులకు నిర్మాణం వ్యయంలో పది శాతం వాటధనంగా చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి యేటా వరి కోత సమయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కల్లాలకు అనుమతులు ఇచ్చినా నిధులు సక్రమంగా రాకపోవడంతో నిర్మాణం దశలోనే నిలిచిపోవడంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. జూన్ వేసిన వరి కోతకు రావడతో పలు గ్రామాల రైతులు కోస్తున్నారు. ధాన్యం అరబోసేందుకు పొలాల్లో



చోటులేకపోవడంతో, బురద ఉండడంతో ఎక్కువ మంది రోడ్లపైనే అరబోస్తున్నారు. వరి కోతలు ఒకేసారి రావడంతో హార్వెస్టర్‌లకు కూడా డిమాండ్ పెరిగింది.దీంతో హార్వెస్టర్ యజమానులు ధరలను అమాంతం పెంచడంతో గంటలకు రూ.2500 నుంచి రూ.2800లకు పెంచారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి, రైతులు పొలాల వద్ద కల్లాలు నిర్మించుకునేలా వారికి అవగహన కల్పించి, నిర్మించుకున్నవారికి ఎలాంటి షరతులు పెట్టకుండా వెంటనే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతీ ఒక్కరూ పాటు పడాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని భారత ప్రథమ హోం మంత్రి సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబర్ 31న ప్రతీ ఏటా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. దేశ ప్రజలలో మనమంతా భారతీయులనే భావనను సుస్థిరం చేసిన మహానీయుడు అని, సర్దార్ వల్లాభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని భావి తరాలు ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన దిశగా కృషి చేసి దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎఓ కెవై.ప్రసాద్, సిబ్బంది, తదితరులున్నారు.



# ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి...



**- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా అమలు చేస్తున్న ప్రతి పథకం విజయవంతమై రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిందని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. సోమవారం విలేజ్ స్టడి ప్రొగ్రాంలో భాగంగా జిల్లాకు వచ్చిన 15 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ శిక్షణ అధికారులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కలెక్టర్ సమావేశ మందిరంలో శిక్షణ అధికారులకు ఆయన వివరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని జిల్లాలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మహత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అటవీ ప్రాంతం తక్కువగా ఉన్నందున తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకం అమలుకు జిల్లాలోని హుజూరాబాద్ నియోజకవర్గంను పైలేట్ ప్రాజెక్టుగా ఎంచుకొని ప్రారంభించిన నాటి నుండి అర్హులైన 18వేల మంది దళితులను గుర్తించి లబ్ది చేకూర్చడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం జరిగిందని వెల్లడించారు. ధరణి కార్యక్రమం ద్వారా భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు జిల్లాలో పక్కగా 95 శాతం టైటిల్లను సిద్దంచేసి పోర్టల్‌లో పొందుపరిచి రైతులకు పాసు పుస్తకాలను అందించామని తెలిపారు. పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు సంవత్సరానికి 10 వేల రూపాయలను రైతుబంధు పథకం ద్వారా అందిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో అమలు అవుతున్న అభివృద్ధిని నేరుగా పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్, జెడ్పి సిఈవో ప్రియాంక, పిడి డిఆర్డీవో శ్రీలతారెడ్డి, ట్రైని ఎఐఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌క్వాస్ గుర్తింపు వచ్చేలా కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

మొదటి పేజీ తరువాయి...



సోమవారం సాయంత్రం వేములవాడ ఏరియా ఆసుపత్రిలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్‌క్వాస్ గుర్తింపు కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ వైద్యాధికారశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. గతంలో జిల్లాలో వేములవాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎన్‌క్వాస్ కంప్లీస్ సర్టిఫికెట్ రాగా తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పాక్షిక ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ వచ్చిందన్నారు. ఈసారి కొదురుపాక, కోనరావుపేట పిఎస్ నగర్, తంగళపల్లి, బోయినపల్లి, విలాసాగర్, నేరెళ్ల, చీర్లవంచ, అంబేద్కర్‌నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్‌క్వాస్ గుర్తింపు దక్కేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కృషిచేయాలని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక్కో వైద్యాధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎన్‌క్వాస్ గుర్తింపు దక్కితే సర్టిఫికెట్‌తో పాటు ప్రతిఏటా మూడు లక్షల చొప్పున మూడు సంవత్సరాల పాటు ఆర్థిక సహకారం ప్రభుత్వం నుంచి అందనుంది. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మహేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 38 వ వర్ధంతి నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, వార్డు సభ్యులు చిలువేరి ప్రసాద్, యం.పి.టి.సి. సభ్యులు జమల్పూరి రాజేందర్, ప్రధాన కార్యదర్శి కంచర్ల రవి, మాజీ సర్పంచ్ రాజమల్లు, వడ్లకొండ హన్మాండ్లు, జంగ మల్లేశం, ముమ్మాడి స్వామి, బండి లక్ష్మిరాజం, యూత్ కాంగ్రెస్ నాయకులు చొక్కాల నాగార్జున్, వెంకీ, సోమ, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## సండ్రాలపల్లిలో జాతీయ ఐక్యత దినోత్సవం

కొడిమ్యాల ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మడలంలోని సండ్రాలపల్లి ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులకు యోగ, వ్యాయామం, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతను కాపాడడానికి విద్యార్థులందరూ అంకితం కావాలని పేర్కొన్నారు. సాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిది అని, ఆయన జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యవికటించి వివాహిత మృతి

### -చనిపోయిన కూడా కరీంనగర్‌కు రిఫర్ చేసిన వైద్యుడు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలకు చెందిన మేర్గు లక్ష్మి వివాహిత ఆరోత సమస్యతో పెద్దపల్లిలోని రమాకాంత్ ప్రైవేట్ ఆసుపత్రిలో 10రోజుల క్రితం చేరగా వైద్యుడు రమాకాంత్ మూడు రోజులు తన ప్రైవేట్ అసుపత్రిలో చికిత్స అందించి, అక్కడినుండి పెద్దపల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించారని, ఆరోగ్యశ్రీ బిల్లు కూడా అయిందని బాధితులు ఆరోపించారు. ఆర్తో ఆపరేషన్ వికటించి చనిపోయిందని, వైద్యుడు రమాకాంత్ చనిపోయిన విషయాన్ని దాచిపెట్టి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ లేదని కరీంనగర్‌కు తీసుకెళ్లమని బాధితులకు తెలుపగా కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు చనిపోయిందని తెలపడంతో తిరిగి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యున్ని నిలదీస్తామని వెళుతుండగా సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల మార్గమధ్యంలో సమాచారం మేరకు పోలీసులు అంబులెన్స్ ఆపి నచ్చ జెప్పటంతో కరీంనగర్ పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. రమాకాంత్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటుగా ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు. నిరుపేద బాధిత కుటుంబానికి ప్రభుత్వం10లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, పూసాల అధ్యక్షుడు వల్స భాస్కర్ తదితరులు డిమాండ్ చేశారు.

## సీసీకెమెరాలతో నేరాల నియంత్రణ

### తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి

తిమ్మాపూం,ప్రభాతవార్త

గ్రామాల్లో సీసీ కెమెరాలతోనే నేరాలు నియంత్రించవచ్చని తిమ్మాపూర్ సర్కిల్ శశిధర్ రెడ్డి అన్నారు.తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యలయం ముందు గల శంకర్ హోమ్సె లో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు సిఐ శశిధర్‌రెడ్డి,ఎస్సై ప్రమోద్‌రెడ్డిలు సంయుక్తంగా ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి గ్రామంలోని యువకులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల జరిగిన అనేకప్రమాదాల్లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషించాయన్నారు. అనంతరం విల్లాస్‌లో ఏర్పాటు చేసిన సీసీకెమెరాలను పరిశీలించారు.గ్రామ పంచాయితీకి,పోలీస్ స్టేషన్‌కు కెమెరాలను అనుసంధానం చేశారు.కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న,హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వ్యవసాయ కరెంట్ మోటార్ల దొంగల అరెస్టు

### చిగురుమామిడి మండలంలో సంచలనం కలిగించిన దొంగతనం ముగ్గురిపై కేసు నమోదు, అరెస్టు రిమాండుకు తరలింపు ఎస్సై సుధాకర్‌ను, పోలీస్ సిబ్బందిని అభినందించిన సీఐ శశిధర్‌రెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో సంచలనం కలిగించిన రైతు వ్యవసాయ కరెంట్ మోటార్లను దొంగిలించిన ముగ్గురు నిందితులను, వారు దొంగిలించిన మోటర్లతో సహ పట్టుకున్న ఎస్సై దాస సుధాకర్‌ను, సిబ్బందిని తిమ్మాపూర్ సీఐ శశిధర్‌రెడ్డి అభినందించారు. సోమవారం రోజున పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ తెలిపిన వివరాల ప్రకారం చిగురుమామిడి, రేకొండ గ్రామాల్లోని వ్యవసాయ బావుల వద్దగల కరెంట్ మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో రైతులు ఇచ్చిన ఫిర్యాధు మేరకు రెండు కేసులు నమోదు అయినవి. ఫిర్యాధులో రైతులు పేర్కొన్న మోటార్ల దొంగలను పట్టుకోవటానికి ఎస్సై దాస సుధాకర్ దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా చిగురుమామిడిలో వాహనాల తనిఖీ చేసే క్రమంలో అనుమానాస్పదంగా డియో స్కూటీ టీఎస్02 ఎఫ్‌డీ4571 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు కరెంట్ మోటార్లను తీసుకొని వెళుతుండగా పట్టుకొని విచారణ చేయగా గ్రామంలో మద్యం, జల్సాలకు అలవాటుపడి ముగ్గురం కలిసి నాలుగు కరెంట్ మోటార్లను దొంగతనం చేసినట్లు ఒప్పుకోవండతో వారి వద్ద నుండి మోటర్‌తో బాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం పరుచుకున్నట్లు సీఐ తెలిపారు. ఇదే కేసు విషయంలో వారిని ఇంటరాగేషన్ చేయగా గతంలో రేకొండ శివారులో మూడు మోటార్లను దొంగతనం చేసినట్లు, మరో మూడు మోటార్లను పాంబండ ఆలయం వద్ద గడ్డి పొదల్లో దాచినట్లు తెలపడంతో వెళ్ళి అక్కడ తనిఖీ చేయడంతో మోటార్లు దొరికినవి అని, వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నేరాలకు పాల్పడిన నవాబుపేట గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులైన సీత రాజు, ఎలుకపల్లి పర్షయ్య, ఎన్నం నీరజ్‌లపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. రైతు పొలాల నుండి కరెంట్ మోటార్లను దొంగతనం చేసిన వారిని పట్టుకొని కేసు నమోదు చేసి జైలుకు పంపి వారిపై పీడీ చట్టం కింద పలు సెక్షన్‌లలో కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ అన్నారు. కరెంట్ మోటార్ల దొంగలను పట్టుకొని జైలుకు పంపడంలో కృషి చేసిన ఎస్సై దాస సుధాకర్, కానిస్టేబుళ్ళు దూస రాజశేఖర్, పరుశురాం, మురళీధర్, హోంగార్డు సమ్మయ్యలను తిమ్మాపూర్ సీఐ శశిధర్‌రెడ్డి అభినందించారు.

## నేరాలు-దారుణాలు



## తెల్లకామర్లతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన బండి ప్రశాంత్(26)అనే ట్రాక్టర్ డ్రైవర్ తెల్లకామర్లతో మృతి చెందాడు. వీర్నపల్లి మండల కంచెర్ల గ్రామానికి చెందిన ప్రశాంత్ కొన్నేళ్ల క్రితం బతుకు దెరువు కోసం కోనరావుపేటకు వచ్చాడు. ఇక్కడే ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించు కుంటు న్నారు. తన తండ్రి శంకర్ ఆరేళ్ల క్రితం గల్ఫ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అప్పటి నుంచి ప్రశాంత్ కుటుంబ బారాన్ని ఎత్తుకున్నాడు. కానీ వీధి ఆ కుటుంబాన్ని తిరిగి తెల్లకామర్ల రూపంలో ప్రశాంత్‌ను కబళించడంతో వారికి దిక్కులేకుండా పోయింది. ప్రశాంత్‌కు భార్య నవీన,కూతురు,అమ్మ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలనీ సర్పంచ్ పోకల రేఖ కోరారు.

## మునుగోడులో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

కోనరావుపేట,ప్రభాతవార్త



మనుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్రవంతి తరుపున కోనరావుపేట మండల కాంగ్రెస్‌నాయకులు సోమవారం ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్‌పాషా ఆధ్వర్యంలో నాయకులంతా మునుగోడు నియోజకవర్గంలోని గట్టు ఉప్పల్లో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన మెజార్టీతో గెలుపొందుతారని, బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందనే ప్రగాఢ విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి జగన్‌రెడ్డి, గొట్టె రుక్మిణి, లహరి తదితరులు పాల్గొన్నారు.

## గుట్టలను మాయం చేస్తున్న జెసిబి ఓనర్లు

### - పట్టించుకొని సంబంధిత శాఖ అధికారులు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలో గుట్టలనే మాయం చేస్తున్న జెసిబి యజమానులు, పట్టించుకొని సంబంధిత శాఖ అధికారులు ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి. శంకరపట్నం మండలంలోని కేశవపట్నం, మక్త, తాడికల్, కొత్తగట్టు గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో జెసిబి యజమానులు ఇష్టానుసారంగా గుట్టలకు ఉన్న మట్టిని తలుస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నాయి. నియంత్రించాల్సిన అధికారులు మామూళ్ళ మత్తులో ఉండి ప్రభుత్వ ఆదాయానికి గండు కొడుతున్నారని, జెసిబి ఓనర్ల ఇష్టరాజ్యంతో మండలంలోని గ్రామాల్లో పగలు, రాత్రి వేళల్లో మట్టిని తరలిస్తున్న అధికారులు మామూళ్ళ మత్తులో ఉండి పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నాధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న జెసిబి ఓనర్లపై చట్టపరంగా చర్యలు తీసుకుని గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కోరుచున్నారు. లేకుంటే పరిసరాల రైతులు ఏకమై ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# షర్మిల కనీస అవగాహన లేకుండా ప్రసంగించడం సిగ్గుచేటు

**కోరుట్ల, ప్రభాతవార్త**

ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా కోరుట్ల పట్టణంలో వైఎస్ షర్మిల కనీస అవగాహన లేకుండా ప్రసంగించడం సిగ్గుచేటని టీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్లు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఏం అభివృద్ధి చేయడం లేదని తెలంగాణ ప్రభుత్వం సీయం కేసీఆర్ ఎం చేయడం లేదని అనడం ఆమె వ్యక్తిగతని వదిలేస్తున్నామన్నారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతునా ్నదని ఓర్వలేకనే ఆంధ్రప్రదేశ్ వదిలి తెలంగాణ తిరుగు తున్నా మన్నారు. తెలంగాణ ప్రజలని ఆగం చేయాలని చూస్తున్న నువ్వు తెలంగాణ ప్రజలు ఆగంకారని స్థానిక సమస్యలు షుగర్ ఫ్యాక్టరీకి మొత్తం నష్టం చేసింది సీమాంధ్ర ముఖ్యమంత్రులేనన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటి ఇంటికి నీళ్ల ఇస్తున్నామని, రోడ్లు కూడా బాగు చేస్తున్నా మన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. సామాజిక సేవకుడు ఆపదలో ఆదుకుంటున్న వ్యక్తి పేద ప్రజల



ఆశాజ్యోతి డాక్టర్ సంజయ్‌ను విమర్శించడం అవివేక మన్నారు. ఈ కార్యక్ర మంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, కౌన్సిలర్ ఆడెపు కమల, టీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంటేడి నందిత, ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్‌రావు, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఎంబేరి నాగభూషణం, గుండోజి శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు ఆడెపు మధు, అతిక్, సంతోష్, క్రిష్టంరాజు, ఎండి.అమేర్, పీసరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం ర్యాలీ

**కొడిమ్యాల ప్రభాత వార్త:**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్స వం పురస్కరించుకొని సోమవారం రోజున కళాశాల నుండి బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇంఛార్జి జె. ఇందుర మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతను కాపాడడానికి విద్యార్థులందరూ అంకితం కావాలని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి. తిరుపతి మాట్లాడుతూ సాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిది అని ఆయన జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, నర్సయ్య, జైపాల్‌రెడ్డి, భాస్కర్, అనిల్‌కుమార్, సుమన్, జయశీల, ప్రవీణ్‌కుమార్, బాలాజీసింగ్, విద్యార్థులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని పైడిమడిగు గ్రామానికి చెందిన ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది స్థానికుల కథనం ప్రకారం కటుకం రాజేందర్, వనితల కూతురు జాహ్నవి ఇంట్లో ఎవరూలేని సమయంలో ఇంటి వెనకాల ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని వెటర్నరీ పశువైద్య కళాశాల, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో సర్ధార్ వల్లబాయ్ పటేల్ విశిష్టత, జీవిత విశేషాలను గురించి ఎక్సిబీషన్ ఏర్పాటు చేయడంతో పాటూ ఐక్యత యూనిటీ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ పి.మాదవరావు మాట్లాడుతూ జాతీయ ఉక్కు మనిషిగా పేరుపొందిన సర్ధార్ వల్లబాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకోవడం శుభపరిణామమన్నారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో, 585స్వతంత్ర్య రాజ్యాలను భారతదేశంలో విలీనం చేసిన గొప్ప వ్యక్తి సర్ధార్ వల్లబాయ్‌పటేలని కొనియాడారు. అనంతరం జెండా ఊపి ఐక్యత యూనిటీ రన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దైవ కృష్ణప్రసాద్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ, సుజాతసింగ్, వినయశ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేష్, రవికాంత్, మిశ్రా, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల పోస్టులకు ధరఖాస్తుల చేసుకోవాలి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండల పరిధిలోని మల్యాల మోడల్ స్కూల్‌లో గంటల ప్రాతిపదికన పనిచేయుటకు ఇంగ్లీషు అధ్యాపక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డి.సూజాత ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ తరగతులకు ఇంగ్లీషు బోధించడానికి ఇంగ్లీషు టీచర్‌లు కావాలని ఎమ్ఎ (ఎంఎ) ఇంగ్లీష్ బీఈడీ పూర్తి చేసిన వారు ఇంగ్లీషు భాసా పటిమ కలిగిన వారు నవంబర్ 3వ తేదీన ఉదయం 10: 30 గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూతో పాటు డెమో క్లాస్‌కు హాజరు కావాలని కోరారు. వీరికి నెలసరి వేతనం 18వేల రూపాయలు గంటల ప్రతిపదికన ఆసక్తి గల అధ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో పాటు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో మల్యాల మోడల్ స్కూల్‌లో హాజరు కావాలని పత్రికా ప్రకటనలో తెలిపారు. పూర్తి వివారలకు 8374120621 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

**కొడిమ్యాల ప్రభాత వార్త:**



కొడిమ్యాల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 38 వ వర్ధంతి నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, వార్డు సభ్యులు చిలువేరి ప్రసాద్, యం.పి.టి.సి. సభ్యులు జమల్పూరి రాజేందర్, ప్రధాన కార్యదర్శి కంచర్ల రవి, మాజీ సర్పంచ్ రాజమల్లు, వడ్లకొండ హన్మాండ్లు, జంగ మల్లేశం, ముమ్మాడి స్వామి, బండి లక్ష్మిరాజం, యూత్ కాంగ్రెస్ నాయకులు చొక్కాల నాగార్జున్, వెంకీ, సోమ, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులపై జీఎస్టీ రద్దు చేయాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు స్థానిక జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌ల ఆధ్వర్యంలో చేనేత ముడి సరుకులపై జీఎస్టీ రద్దు చేయాలంటూ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పోస్ట్ కార్డు ద్వారా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల నడ్డి విరిచేలా కేంద్ర ప్రభుత్వం చేనేత ముడి సరుకులపై విధిస్తున్న జీఎస్టీ పన్నును రద్దు పరిచే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కౌన్సిలర్‌లు ఆడెపు కమలమధు, ఎంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, గుండోజి శ్రీనివాస్, నాయకులు రుద్ర శ్రీనివాస్, నందిత, వెంకట్రావ్, నవీన్, సంతోష్, అశోక్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

**కోరుట్ల వార్త**

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



నైజాం పాలన నుండి హైదరాబాద్ సంస్థానానఆణ్న విలీనం చేయడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు, నాగులపల్లె సర్పంచి వీరన్న,సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్,సూపర్డెంట్ వాన శ్రీజూనియర్ అసిస్టెంట్ షరుతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సమానత్వం పాటించాలి

### తహసీల్దార్ హబుబుకర్ ఎంపీపీ రమాదేవి



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

గ్రామాల్లో ప్రతి ఒక్కరు తారతమ్య భేదాలు లేకుండా సమానత్వంతో జీవించాలని తహసీల్దార్ హబుబుకర్ ఎంపీపీ రమాదేవిలు అన్నారు. సోమవారం జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీకాలనీలో పర్యటించి ఎవరైనా అంటరానితనం పాటిస్తున్నారా హోటలలో రెండు గ్లాసుల పద్ధతి ఉందా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో కులాల మధ్య వివక్ష చూపినట్లయితే చట్టపరంగా కఠని చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మాంకాళి తిరుపతి,ఎంపీడీవో వేణుగోపాలరావు, కార్యదర్శి రవిలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కొనేరుపల్లి గ్రామపంచాయితి ఆవరణలో పౌరహక్కుల దినోత్సవం అవగాహన సదస్సు రెవెన్యూ శాఖ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలప్రజా పరిషత్ అద్యక్షులు చిలుక రవీందర్ ముఖ్య అథితిగా హజరై మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ హక్కులు తెలుసుకోవాలని దళితులకు హక్కులకు ఎలాంటి భంగం కలిగించిన చట్టపరమైన చర్యలు చెపట్టి విధంగా ప్రత ఒక్కరు కృషి చేయాలని, అంటరానితనాన్ని రూపుమాపాలని ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపడం చట్టరీత్య నేరమవుతుందని ప్రజలందరూ సమైఖ్యతతో సోదరబావం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కొలాపురి తులసమ్మ, మండల ప్రాదేశిక నియోజక వర్గం సభ్యులు కట్టెకోల తార, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ త్రిపాల్ సింగ్, హెడ్‌కానిస్టేబుల్ మదుసుదన్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, విఒ నీలమ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# జగిత్యాల వార్త

## ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి

### జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ

ఎలిగేడు,ప్రభాతవార్త :



వాహనదారులు తప్పకుండా వాహనానికి అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ అన్నారు. సోమ వారం ఎలిగేడు, జూల పల్లి మండలాల్లో వాహ నాలను తనిఖీ చేసి సరియైన పత్రాలు నెంబర్ ప్లేట్ లేని 14 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వాహనదారులు అన్ని పత్రాలు ఉన్నవారు. మాత్రమే రోడ్డుపై వాహనాలను నడపాలని పత్రాలు లేకపోతే ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైర్లు వాహనాలు నడిపి యాక్సిడెంట్లు చేస్తే ప్రాణాలకు ప్రమాదంతో పాటు కేసులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## చేనేతపై జిఎస్టి ఎత్తివేయాలని ర్యాలీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



నరేంద్ర మోడీ సర్కార్ చేనేతపై జిఎస్టి వేసి చేనేత కార్మికుల పొట్టలు కొట్టడాన్ని నిరసనగా సోమవారం నిజాం కాలేజీ గ్రౌండ్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు జీఎస్టీని ఎత్తివేయాలని పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ హైన్లు పవర్ ట్యాం చైర్మన్ చింత ప్రభాకర్ గూడూరి ప్రవీణ్,రాజ్యసభ రాపోలు ఆనంద భాస్కర్,జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణులు ర్యాలీగా వెళ్లి పోస్ట్ ఆఫీసులో పోస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో 104శాతం

## బొగ్గు ఉత్పత్తి

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2లో అక్టోబర్ మాసానికి 104శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం ఎ.మనోహర్ వెల్లడించారు. సోమవారం జీఎం కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. అక్టోబర్ మాసానికి 7,47,700 టన్నులను నిర్దేశించగా, 7,76,244 టన్నుల బొగ్గు ఉత్పత్తి తీసి 104శాతం సాధించినట్లు తెలిపారు. అలాగే 7,98,103 టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో కొనసాగాలని ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చారు. జిడికె 7ఎల్ఇపి పర్యావరణ అనుమతుల నిమిత్తం నవంబర్ 3న గని ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎస్ఓటూజిఎంఎస్.సాంబయ్య, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సవిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి భాయ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్‌చ, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్ తదితరులున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు

### జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జగిత్యాల జిల్లా జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు.సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అధ్యక్షతన జిల్లా పంచాయితి రాజ్ ఇంజనీర్,పంచాయితీ రాజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో మంజూరైన పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అధికారులకు ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించుటకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమం నందు మంజూరు చేయ బడిన పనులను త్వర్వతిగతిన పూర్తి అయ్యే విధంగా సంబంధిత ప్రజాప్రతి నిధుల భాగస్వామ్యముతో తగు చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలోని శిథిలావస్థలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గుర్తించి సంబంధిత సౌండ్ నెస్ సర్టిఫికేట్ ప్రతిపాదనల వెంట సమర్పించుటకు తగు చర్యలు గైకొనాలని ఆదేశించారు.జిల్లా ప్రజా పరిషత్ ద్వారా మంజూరు చేయ బడుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మహమ్మద్ అబ్దుల్ రహమాన్, డిప్యూటీ ఇఇ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత ప్రవర్తనతో ఉండాలి

### సర్దార్ వల్లబాయ్ జయంతి వేడుకలు

రామగిరి, అక్టోబర్31, ప్రభాతవార్త



ఉద్యోగులందరూ అవినీతి రహిత ప్రవర్తనతో ఉండాలని ఆర్జీ3, ఏపిఎలు జీయంలు తన్నీరు వెంకటేశ్వరరావు, ఎన్‌వికె శ్రీనివాస్‌లు అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే సోమవారం నుంచి విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా జీయం కార్యలయం ఆవరణలో ఉద్యోగులతో కలిసి జీయంలు ముందుగా ప్రతి ఒక్కరు అవినీతి రహిత ఉద్యోగులుగా ఉండాలని, అదే విధంగా జరుగుతున్న అవకతవకలు ఉద్యోగులకు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదే విధంగా అవినీతి నిర్మూలనలో భాగంగా సంస్థ ప్రతి ఉద్యోగి సహకరించాలని వారు సూచించారు. అనంతరం ఉద్యోగులందరితో కలిసి అవినీతి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్జీ3 ఏరియా గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు గౌతవ శంకరయ్య, ఆర్జీ3,ఏపిఎ ఎస్ఓటూ జీయంలు గుంజపడిగే రఘుపతి, బైద్య, వివిధ అధికారులు ఏరియా ఇంజనీరు సీతరామం, ఫైనాన్స్ ఏజీయం శ్రీనివాసులు, ఏరియా సర్వే అధికారి జైనులబద్దిన్, ఐఈడి డిజీయం చంద్రశేఖర్, పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, సుధాకర్, తదితర అధికారులున్నారు.

## ఘనంగా సర్దార్ వల్లబాయ్ పటేల్

## జయంతి వేడుకలు

చొప్పదండి ప్రబాతవార్త:



ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటెల్ జయంతి వేడుకలను నెహ్రు యువకేంద్ర సంఘటన్ ఆద్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సమీకృత సంక్షేమ హస్టల్ వార్డెన్ ఐల సత్యనారాయణ మాట్లాడుతూ స్వతంత్ర సంగ్రామంలో అసమాన త్యాగాలు చేసిన సమరయోదుడు నిజాం మెడలు వంచి హైద్రాబాద్ సంస్థనాన్ని విముక్తి చేసిన ధీరోదాత్తుడు 530కిపైగా సంస్థానాలను దేశంలో విలీనం చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లబాయ్ పటేల్ అని కొనియాడారు. భారతదేశ తొలి ఉప ప్రధాని రాచరిక సంస్థనాలను విలీనం చేసి ఒక దేశం ఒక భారతంగా మలిచి భారతీయ సమైఖ్యతకు పాటు పడిన సమైక్యతా సారథి సర్దార్ వల్లబాయ్ పటేల్అని అన్నారు. ఈ కార్యక్రమంలో నవతరం యూత్ వేల్పేర్ అసోసియేషన్ అద్యక్షులు అనుమండ్ల కోటేష్, కురుమ యువజన సంఘం అద్యక్షులు బండారిఅనిల్, మైనార్టీ యువజన సంఘం అద్యక్షులు బండారి అనిల్, మైనార్టీ యువజన సంఘం అద్యక్షులు ఎండి ఫయాజ్, విశ్వబ్రాహ్మణ యువజన సంఘం అద్యక్షులు తాడూరి మహేష్, మాత యువజన సంఘం అద్యక్షులు బొడిగే యుగేందర్,వివిధ యువజన సంఘాల సభ్యులు తాడూరి శివకృష్ణ, జాగిరి సాయి, గణేష్, ఏముండ్ల రాకేష్, గంగు సంపత్, బొడిగె శ్రీకాంత్, పిట్టల చాణిక్య, పాల్గొన్నారు.

## చేనేత రంగంపై 5 శాతం జిఎస్టీని

## తక్షణమే రద్దు చేయాలి

### ప్రధాని మోడీకి పోస్ట్‌కార్డ్ రాసిన గొల్లపల్లి తెరాస పార్టీ నాయకులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో ప్రధానమంత్రి మోడీ చేనేత రంగంపై 5 శాతం జిఎస్టీ విధించడంపై నిరసిస్తూ మోడీకి పోస్ట్‌కార్డ్ ద్వారా 5 శాతం జిఎస్టీని చేనేత రంగంపై తక్షణమే రద్దు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చెందోళి సర్పంచ్ అలిశెట్టి రవీంధర్,టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి,రాఘవపట్నం ఉప సర్పంచ్ వొడ్నాల అంజయ్య,పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వెంగలదాస్ మల్లేషం,ప్రధాన కార్యదర్శి అంకం గణేష్,చేనేత కార్మికులు అంకం రాందాస్,వెంగలదాస్,జలేంధర్,కొలిపాక నారాయణ,జక్కుల రాజేశం,ఎనగందుల మురళి,కొండ శ్రీను,వెంగలదాస్ రమేష్,అలిశెట్టి శ్రీను,ఊరెడి సాయి,జక్కుల శేఖర్,కొండ తిరుపతి,కొలుపాక చిన్న నారాయణ,అడ్లగట్ట మారుతి,తదితరులు,పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సేవలు

## అభినందనియం

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సేవలు అభినందనియమని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు.ఈ మేరకు మండల పరిదిలోని రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు అద్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉదయం ఉచిత పోషకాహార సేవ కార్యక్రమాన్ని ప్రారంబించి మాట్లాడారు. వారి సేవలు మరింత విస్తృత పరచాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సర్పంచ్ మామిడి లత రాజేశం, మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఎరబాటి సావిత్రిదేవి, విద్యాకమిటి చైర్మెన్ ఎం.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## పౌరహక్కులపై అవగహన సదస్సు

రామగిరి, అక్టోబర్31, ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామంలో పౌరహక్కులపై అవగహణను సర్పంచ్ గంట పద్మ ఆధ్వర్యంలో కల్పించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో సోమవారం సర్పంచ్ గంట పద్మ ఆధ్వర్యంలో పౌరహక్కులపై ప్రజలకు పలు అవగహనను కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కుల, మత, భేదాలు లేకుండా సంతోషంగా కలిసి జీవించాలన్నారు. తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, తదితర సమస్యలపై ఏవైన సమస్యలు తలేత్తుతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదే విధంగా ఎస్సి,ఎస్టీలకు సంబంధించి సమస్యలను అమె అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమె వేంట ఆర్ఐ సతీష్, ఏఎస్సై వినోద్, తదితరులున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాధీ వర్ధంతి వేడుకలు

ప్రభాతవార్త,గంగాధర



మాజీప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రేస్‌పార్టి అధ్యక్షులు పురుమల్ల మనోహర్ ఆద్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు. దేశానికి ఎనలేని కీర్తి సంపాధించిందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు రేండ్ల రాజిరెడ్డి,బాస్కర్,గంగన్న,సయ్యద్ కరీం,లక్ష్మినారాయణ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా గ్రంథాలయంలో ఉక్కు మనిషి సర్థార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... భారతదేశమంతా ఏకంగా ఉండాలని నినాదంతో ముందుకు సాగి విజయం సాధించిన మహా యోధుడు సర్థార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. మహానీయుల జీవితాలు అందరికి ఆదర్శమని తెలిపారు.అనేక అంశాలను స్పూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. సర్థార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేక చొరవతో అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, ఉద్యోగులు నాగ భూషణం, గౌతమి, గఫార్, టిఆర్ఎస్ నాయకులు వడ్లకొండ పర్శారం, జక్కుల అఖిలేష్ గౌడ్, మెరుగు సాయికృష్ణ యాదవ్, విద్యార్థులు పాల్గొ న్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో కేశఖండనం టిక్కెట్టు ధర పెంపు

మల్యాల ప్రభాత వార్త:

జగిత్యాల జిలాలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో కేశఖండనం టిక్కెట్టు ధరను పెంచుతూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు, ఈ మేరకు కొండపైన గల ఆలయంలో వచ్చిన భక్తులు కేశఖండనంకై తీసుకునే టిక్కెట్టు ధర రూ. 20 నుండి 50 కి పెంచినట్లు దేవాదాయ శాఖ ఈవో వెంకటేశ్ ఒక ప్రకటనలో లెలిపారు. నవంబర్ 1 నుండి పెంచిన ధరలు అమలులోకి వస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వులపై హర్షం వ్యక్తం చేసిన గీత కార్మిక నాయకులు

మల్యాల ప్రభాత వార్త:

సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వర్దంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేయడంపట్ల మల్యాల మండల గీత కార్మిక సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు, సర్వాయి పాపన్న జయంతి ఆగస్టు18, వర్ధంతి ఏప్రిల్ 2 తేదీలలో జరిగే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వమించుటకు గాను ఈ మేరకు జీవోలను విడుదల చేయడం హర్షదాయకమని మల్యాల మండల గీత కార్మిక సంఘం నాయకులు యాగండ్ల సుమన్‌గౌడ్, జోగిన్‌పల్లి శ్రీనివాస్‌గౌడ్, పొన్నం మల్లేశంగౌడ్, గుర్రం మల్లేశంగౌడ్, మంద తిరుపతిగౌడ్, పంజాల మల్లేశంగౌడ్, ఒల్లాల ఎర్రయ్య, లు ఈ సందర్భంగా ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టరేట్ ముట్టడికి తరలి వెళ్లిన కార్మికులు

వీణవంక, ప్రభాత వార్త:



భవన నిర్మాణ తాపీ కార్మికులు తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి సోమవారం వీణవంక మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 500 మంది ప్రభుత్వ మోటార్ వాహనంతో పాటు ఈఎస్ఐ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరుతూ ముట్టడికి తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గుంటి అశోక్, కట్ట మల్లేష్, ప్రధాన కార్యదర్శి కుమార్, కూర్మిండ్ల మల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలి

### ప్రజాసంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రపంచ దేశాలు గర్వించ దగ్గ మహా నాయకుడు డా.బాబా సాహెబ్ అంబద్కర్ పేరును కొత్తగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి పెట్టాలని ప్రజా సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ డిమాండ్ చేశారు. సోమ వారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఛల్లో పెగడపల్లి కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరును డిమాండ్ చేస్తూ నవంబర్ 28,29 ఛలో డిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు.అలాగే ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ వర్గాలతో పాటు దేశంలో నివసిస్తున్న పౌరుల హక్కులను కాలరాసే విధంగా రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను నిరసిస్తూ నవంబర్ 07న పెగడపల్లిలో మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర చైర్మన్ గజ్జెలకాంతం ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని,ఈ ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పేట భాస్కర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిఏవైయస్,టిపిఎస్ జేఏసి జిల్లా అధ్యక్షులు కొంగర పవన్,బోనగిరి మల్లారెడ్డి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్,జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు,జిల్లా ఉపాధ్యాక్షులు మంథేని లక్ష్మణ్, ఎస్.రాజయ్య, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు కొడిపెల్లి సురేష్,ప్రధాన కార్యదర్శి నక్క శేఖర్, జగిత్యాల టౌన్ అధ్యక్షులు జాగర్ల రాజయ్య,కొత్తూరి రాజేష్,బంగారు దీపక్, బొమ్మెన ప్రకాష్,సంగేపు ముత్తు,జిల్లా నాయకులు బిరుదుల గంగారాం, రేగుంట అంజీ,నక్క శ్రీనివాస్,చిర్ర చందు,బెక్కెం నర్సయ్య, మద్దూరి నవీన్ సుంకె రాయనర్సు,రెగుంట పెద్దయ్య,మారంపెల్లి రవి,తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ

మల్యాల ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలురకు ప్రభుత్వం నుండి విడుదలైన ఏకరూప దుస్తులను సోమవారం మల్యాల సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సత్యసాయి అన్నరపూర్ణ ట్రస్ట్ సరఫరా చేసిన రాగి జావాను కూడా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మల్యాల మండల విద్యాధికారి శ్రీనివాస్, సిఆర్పి సత్యనారాయణ, ఉపాధి హామీ ఎపిఒ శ్రీనివాస్ తదితరులు పాలొన్నారు.

## తాడికల్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్‌పిటిసి

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని తాడికల్, గద్దపాక గ్రామాల్లో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ప్రతి గింజను కొంటుందని, రైతులు తేమ లేని వడ్లను శుభ్రం చేసి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. ఏ గ్రేడ్‌కు మద్ధతు ధర 2060, బి గ్రేడ్‌కు 2040 ఇస్తుందని, మిల్లర్లు తాలు పేరుతో ధాన్యాన్ని కటింగ్ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి పులికోట రమేష్, సర్పంచ్ కీసర సుజాత, సంపద విజయ్ కుమార్ రెడ్డి, ఎంపిటిసి బుద్దర్తి వరలక్ష్మి, గాండ్ల తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ మధుకర్ రెడ్డి, గుర్రాల తిరుపతి రెడ్డి, తాడికల్ సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకట రమణా రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మైపాల్, రైతు సమన్వయ కమిటి మండల అధ్యక్షులు కొరిమి తిరుపతి, పాలకవర్గం పోలాడి హనుమంత రావు, కలకుంట్ల సత్యనారాయణ రావు, శ్రీనివాస్, దొంగల రాములు, నాయకులు దొంగల సతీష్, కీసర సంపత్, కోడూరు వీరస్వామి, సింగిల్ విండో సీఈవో కొరిమి వేణుమాధవ్, సిబ్బంది పోలు వీరస్వామి, సతీష్, మహేందర్ తదితరులు పాల్గొన్నార

## ఘనంగా సర్థార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :



సర్థార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడులను స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లాభాయ్ పటేల్ చిత్ర పటానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్థార్ వల్లభాయ్ పటేల్ ధృఢసంకల్పానికి పర్యాయపదం అని అన్నారు. దేశ రక్షణకై వీరోచితంగా పోరాడిన నాయకుడని అభివర్ణించారు. స్వతంత్ర్య భారతదేశం మొదటి ఉపప్రధానిగా, హోంశాఖ మంత్రిగా పని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నాయకురాలు మాజి ప్రధాని ఇందిరా గాంధి అని కాంగ్రేస్ బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్ అన్నారు.సోమవారం పట్టణంలోని 12వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధి చిత్రపటానికి బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా బ్లాక్ అధ్యక్షుడు మాట్లాడుతూ మొట్ట మెదటి భారత దేశా మాజి మహిళ ప్రధానిగా ఇందిరాగాంధి దేశానికి సేవలు



అందించడం జరిగిందన్నారు.ఇందిరాగాంధి ప్రవేశ పెట్టిన ప్రతి గ్రామలతో పాటు పట్టణాలకు ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాలు,బడుగు బలహీన వర్గాల కొసం 20 సూత్రల పథకాలను ప్రవేశ పెట్టినారని అన్నారు.ఇందిరామ్మ అశయ సాధన కొసం కృషి చేయాలని అన్నారు. రాహుల్ గాంధి జోడో యాత్రతో ప్రజ లందరు ఘన స్వాగతం పలుకు తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మంగ కిరణ్ తడుక వెంకటేశం, గుడిసెటి బాలరాజ్,మల్లేశం, ఎల్లయ్య, శ్రీనివాస్, కిట్టయ్య, రవి, నాగరాజు, వేణు తదితరులు పాల్గొన్నారు




## విద్యార్దినికి అర్ధికసాయం

**తిమ్మాపూర్:**

మండల ంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్దిని మోకాళ్ల నర్మదకు బహుజన ఏకలవ్య ఫౌండేషన్ అద్వర్యంలో మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య రూ.5వేల అర్దిక సాయంఅందించారు. తల్లిదం డ్రులను కోల్పోయిన నర్మదకు,పేదరికం చదువుకు అటంకం కాకుడదని ఈ సాయం సుదఅందించినట్లు తెలిపారు.తమ్మిడి సుధీర్,తుమ్మనపల్లి కోదండపాణి, బత్తుల అంజయ్య,కాటిక సంపత్,జట్టి రవిందర్,ఏల కిషన్, బహుజన ఏకలవ్య ఫౌండేషన్ అద్యక్షుడు మానుపాటి రాజయ్య సాయం అందించారు.కార్యక్రమంలో మన్నెంపల్లి గ్రామ నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్,నర్మద కుటుంబ సభ్యులు మోకాళ్ల తిరుపతి తదితరులు పాల్గోన్నారు.

## బెటాలియంలో ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



సర్దాపూర్ 17వ బెటాలియంలో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా బెటాలియంలో కమాండెంట్ సుబ్రమణ్యం చిత్రపటానికి పూల మాలవేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ దేశం యొక్క ఐక్యాతకు పాటుపాడుతూ దేశ భద్రతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.స్వాతంత్ర సమరయోదుడుగా,భారత తొలి ప్రధానిగా,హోం మినిస్టర్‌గా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు.దేశంలో క్లిష్టమైన సమయంలో సంస్ధనాలను వీలినంలో వల్లాబాయ్ పటేల్ ఎంతో చాక చక్యంగా వ్యవహరించారని అన్నారు.హైదరాబాద్ జూనాగడ్ వంటి సంస్ధనాలను భారతదేశంలో వీలినం చేశారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆడ్మినిస్టేటివ్ ఆఫీసర్ శైలజ, అధికారులు పాల్గొన్నారు.

## నేడు సెస్ వినియోగదారుల సమస్యల ముఖముఖి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



విద్యుత్ వినియోగ దారుల సమస్యల వేదిక నిర్వహించడం జరగు తుందని సెస్ ఎండి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాల యంలోని అడిటోరియంలో సమస్యల ముఖముఖి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణమండలి అధ్వ ర్యంలో వినియోగదారల సమస్యల ముఖముఖి వేదిక ఉదయం 10.30 నుండి 1వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారల సమస్యల ముఖముఖిలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



పెండింగ్ స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని బీసి విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం బీసి విద్యార్థి సంఘం డివిజన్ ఇంచార్జి ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర నాయకులు రవిగౌడ్ మాట్లాడుతూ ఎస్సి,ఎస్టి విద్యార్ధిని విద్యార్ధులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్ షిప్,ఫీజు రియంర్స్‌మెంట్ విడుదల చేయాలని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో విద్యార్ధుల పాత్ర ఎంతో కీలకం అన్నారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పిడిన తరువాత విద్యార్ధులను పట్టించుకోవడం లేదని అరోపించారు. విద్యార్ధుల సమస్యల పరిష్కారం కొరకు మండల కేంద్రంలో ఫీజు యాత్రతో విద్యార్ధిని విద్యార్ధులతో కలిసి మండల ఆఫీసులను ముట్టడిస్తామని తెలిపారు. పదిరోజుల్లో సమస్యలను పరిష్కరించకపొతే కలెక్టర్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్, నవీన్, వంశీ, గణేష్, నీరజ్, వినిత్, అజయ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో మాజీ ప్రధాని ఇంధిరా గాంధీ వర్ధంతి

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సోమవారం మాజీ ప్రధాని ఇంధిరా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ ఇంధిరా గాంధీ పాలనతో పేదలకు ఇళ్లు, ఇండ్ల స్థలాలు, త్రాగు నీరు, సాగు నీరు, మహిళ సాధికారితతో పాటు సంఘ సంస్కరణలు తీసుకవచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు ఆకుల విష్ణు, చాట్ల విజయ భాస్కర్, సౌమ్య నాయక్, తిరుపతి, రాజు తదితరులు ఉన్నారు.

## పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదు

**పెగడపల్లి- ప్రభాతవార్త :**



పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదని నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బతికపల్లి గ్రామంలో అధికారులు సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నయాబ్ తహసీల్దార్ మాట్లాడుతూ కుల మత బేధాలు, అంటరానితనం ఉండరాదని అందరు సమానులే అని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, ఎంపిటీసీ సభ్యులు చింతకింది అనసూర్య, తుమ్మల లచ్చయ్య, ఎఎస్ఐ సత్తయ్య, గ్రామ ప్రజలు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ**

**జమ్మికుంట, ప్రభాతవార్త :**



రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతును రాజును చేయడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ వ్యవసాయ మార్కెట్‌లో పిఎసిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్‌రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, తెలంగాణ రైతాంగంఒ కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి రైతులకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఒకప్పుడు ఎడారిలా ఉండే తెలంగాణను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 24 గంటలు నీళ్ళు, ఉచిత విద్యుత్ ఇస్తూ రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్, ఎంపిపి దొడ్డె మమత - ప్రసాద్, పిఎసిఎస్ కార్యాలయ సిబ్బంది, మార్కెట్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



రాణాపూర్ గ్రామంలో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన దీప అనే ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యాభ్యాసానికి ఆర్తీ స్వచ్ఛంద సేవా సంఘం సోమవారం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఆనయ ఫౌండేషన్ అధ్యక్షులు ఆకుల నవీన్ కుమార్ ఫౌండేషన్ తరుపున ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. అలాగే జిఎంసిఓ ఇన్‌ఛార్జి నర్సింహ రావు 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఆర్తీ స్వచ్ఛంద సేవా సంఘం కార్యనిర్వహకులు భీమనాతి విజయ చంద్రశేఖర్, స్వచ్ఛంద సంఘాల సలహాదారులు దయానంద్ గాంధీ, సింగరేణి ఉన్నతాధికారి బి.చంద్రశేఖర్, అనయ ఫౌండేషన్ కార్యనిర్వహకుడు ఆకుల నవీన్, పలు పక్షాల బాధ్యులు లావణ్య, మానస, సుష్మ, సాంకేత్ చంద్ర, రాకేష్ ఉన్నారు.

## ఇందిరా గాంధీ వర్ధంతి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

యైటింక్లయిన్‌కాలనీలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలో ఆమె చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, బిసి సెల్ అధ్యక్షులు యాదగిరి తిరుపతి, నాయకులు రేశవేని కేశవులు, మార్కండేయులు, దేవనపల్లి చక్రపాణి, యాదగిరి నాగరాజు, అవినాష్, శంకర్, రమేష్ ఉన్నారు.

# ధాన్యం నిలువకు చోటేది

**- మిల్లులోనే గత సీజన్ల బస్తాలు - కొద్ది రోజుల్లో రానున్న కొత్త వడ్లు**



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** ఈ చిత్రంలో కనిపిస్తున్న ధాన్యం బస్తాలు సిరిసిల్లలోని చంద్రంపేట మిల్లులోనివి. ప్రస్తుతం మిల్లులోనే వేల క్వింటాళ్లు మరపట్టడానికి సిద్దంగా ఉన్నాయి. ఇదే సమయంలో కొత్త ధాన్యం వస్తే ఎక్కడ నిల్వ చేసుకోవాలో తెలియక మిల్లర్లు ఆందోళన చెందుతున్నారు. ధానయం నిల్వకు మిల్లులో చోటే లేకుండా పోయింది. వానాకాలం సీజన్‌కు సంబంధించిన వడ్లు మరో 10 రోజుల్లో జిల్లాలో మిల్లులకు చేరనున్నాయి. ఇప్పటికే గత సీజన్లవి మిల్లులో వడ్లు మగ్గుతున్నాయి. మిల్లర్లకు ఏం చేయాలో తోచడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా రైస్ 55, పారాబైల్డ్ 30 ఉన్నాయి. ఆరు బయట నిల్వ చేయడంతో వర్షాలకు తడిసి మొలకలు వచ్చాయి. ఎఫ్‌సిఐ వారు సుమారు రెండు నెలల పాటు బియ్యం తీసుకోకపోవడంతో ఎక్కడికక్కడే నిల్వలు పేరుకుపోయాయి. 2021-22 వానాకాలం సీజన్లో రెండు లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. ఇందులో సగం మాత్రమే ఎఫ్‌సిఐకి ఇచ్చారు. 2021-22 యాసంగి సీజన్లో 1 లక్ష, 97 వేల మెట్రిక్ టన్నులు సేకరించగా 15 శాతం ఇచ్చారు. మిల్లులో ఇప్పటికే మూడు లక్షల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయి. ప్రస్తుతం వానాకాలం సీజన్ ఎన్నడూ లేనంతగా 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం దిగుబడులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే ఉండడంతో వచ్చే ధాన్యాన్ని ఇక్కడ మిల్లర్లకు ఇచ్చుకుంటూ ఇతర జిల్లాలకు పంపించే ఏర్పాట్లు చేస్తామన్నారు. నూతనంగా జిల్లాలో మిల్లులు ఏర్పాటు చేస్తున్నారు. అందులో నాలుగు మాత్రమే పూరి_గా వినియోగం వచ్చే అవకాశం ఉందని జిల్లా సివిల్ సప్లయ్ అధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు. కేంద్రం సీఎంఆర్ గడువు మరో నెల రోజులకు పెంచింది. ఈలోపు పూర్తయ్యే అవకాశాలు లేవు. ఇదే సమయంలో కొత్తగా వచ్చే వరి ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేయాలో తెలియడం లేదని మిల్లర్లు అంటున్నారు.

**ఇబ్బందులు వాస్తవం...**

**- పబ్బ నాగరాజు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సెక్రటరీ**



ఎఫ్‌సిఐ సకాలంలో ధాన్యం తీసుకోకపోవడంతో మిల్లర్లకు ఇబ ్బందులు ఎదురవుతున్నాయి. గత సీజన్లకు సంబంధించిన నిల్వలు ఇంకా అలాగే ఉన్నాయి. సిఎంఆర్ మిల్లింగ జరుగుతోంది. మా పరిస్థితిపై జిల్లా అధికారులతో చర్చించుతాం. రైతులకు ఇబ ్బంది కలగకుండా ధాన్యం దించుకుంటాం.

# పాలకుర్తి మండల తెరాసాలో నూతనోత్సాహం

**- మునుగోడు నుంచి చక్రం తిప్పిన కోరుకంటి**

**పాలకుర్తి, ప్రభాతవార్త:** పాలకుర్తి మండల తెరాసాలో నూతనోత్సాహం వచి ్చ చేరింది. ఆదివారం పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, జయ్యారం ఎంపిటిసి గంగాధర రమేష్ గౌడ్ తెరాసా తీర్థం పుచ్చుకోవడం విధితమే. మునుగోడు ఎన్నికల ప్రచారంలో ఉన్నటువంటి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చాపకింద నీరులాగా పాలకుర్తి మండలంలో చక్రం తిప్పి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర రమేష్ గౌడ్‌ను తెరాసాలోకి రప్పించారు. ఇటీవల కొన్ని నెలల క్రితం ఈసాలతక్కళ్లపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్, బిజెపి పార్టీకి చెందిన నాయకులు తెరాసా తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి మండలంలో తెరాసా పార్టీలో నూతనోత్సహం వచ్చింది. ఈ దశలోనే తాజాగా గంగాధర రమేష్ గౌడ్ తెరాసా తీర్థాన్ని పుచ్చుకోవడంతో రెట్టింపు ఉత్సాహం వచ్చింది. దీనికి తోడు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అనుచరుడు, విజయమ్మ ఫౌండేషన్ క్రియాశీలక సభ్యుడు అయినటువంటి ఇంజపుని నవీన్ మండల తెరాసా అధ్యక్షునిగా నియామకం కావడంతో ప్రస్తుతం మండలంలో తెరాసా పార్టీకి ఎదురులేని పార్టీగా దూసుకెళ్తుంది. అధ్యక్షునిగా నియామకం అయిన ఇంజపుని నవీన్ గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కమిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే బసంతనగర్, ఈసాలతక్కల్లపల్లి గ్రామాలకు చెందిన కమిటీలను ప్రకటించగా, త్వరలోనే మరిన్ని గ్రామాల కమిటీలను ప్రకటించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈసాలతక్కళ్లపల్లికి చెందిన నెర్వెట్ల తిరుపతి మండల తెరాసా ఎస్సీ విభాగం అధ్యక్షునిగా ఇంజపురి నవీన్ ప్రకటించడం జరిగింది. అలాగే ఇదే ఈసాలతక్కళ్లపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అయినటువంటి బండి శ్రీను ఇటీవల తెరాసాలో చేరడం జరిగింది. ఆయనను గ్రామ శాఖ అధ్యక్షునిగా ప్రకటించారు. అలాగే మండల తెరాసా మహిళా విభాగాన్ని కూడా త్వరలోనే ఇంజపురి నవీన్ ప్రకటించే అవకాశాలున్నాయి. మునుగోడు నుంచి రామగుండం శాసన సభ్యుడు కోరుకంటి చందర్ గోదావరిఖనికి రాగానే ఈ కమిటీలకు తుది రూపం ఇవ్వనున్నట్లు ఇంజపురి నవీన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో చరి ్చంచి ఆయన అంగీకారం మేరకు ఇతర కమిటీలను కూడా పూర్తి చేయనున్నట్లు ఇంజపురి నవీన్ పేర్కొన్నారు. తెరాసా పార్టీలో నూతనోత్సాహం కనిపిస్తుండగా, ఇతర పార్టీల్లో కొంత నైరాశ్యం కనబడుతుంది.





# ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియాపై నిజనిర్ధారణ కమిటీ ?

**- ప్రభుత్వానికి నివేదిక - కమిటీ సభ్యులుగా ప్రొఫెసర్ నాగేశ్వర్, డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, జెడి లక్ష్మినారాయణ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో జరిగిన భారీ ఉద్యోగాల కుంభ కోణంపై ముగ్గురు సభ్యులతో నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసగించి లక్షలాది రూపాయలు వసూలు చేసి కోట్లాది రూపాయలు కూడబెట్టుకున్న మాఫియాపై నిజనిర్ధారణ తేల్చేందుకు ఒక పారదర్శకమైన కమిటీని రూపొందించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, మాజీ ఐపిఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మినారాయణ ఈ కమిటీకి సభ్యులుగా వ్యహరిస్తారని సూచనప్రాయంగా తెలిసింది. నిరుద్యోగుల నుంచి కొందరు దళారులు ఉద్యోగాలు ఇప్పిస్తామని కోట్లాది రూపాయలు వసూలు చేసి కార్మికులను నష్టపరిచిన ఉధాంతంపై రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడం లేదని, ఈ క్రమంలో ఈ కమిటీ దీనిపై వివరాలను సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి నిజానిజాలను నివేదించనున్నట్లు తెలిసింది. దళారులు చేసిన మోసానికి నష్టపోయిన కార్మికులు ముగ్గురు ఆత్మహత్య యత్నం చేయగా అందులో ఒక కార్మికుడు మృతి చెందాడు. అయినా గానీ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా స్పందించకపోవడంతో ఈ కమిటీ రంగంలోకి దిగాల్సి వస్తుందని తెలిసింది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పర్యటించి కొంత మంది ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులను కలిసి వివరాలను సేకరించనున్నట్లు తెలిసింది. మునుగోడు ఎన్నికల ఫలితాల తరువాత ఈ ప్రాంతంలో పర్యటించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఇప్పటికే కొంత సమాచారం వారికి అందినట్లు తెలిసింది. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేయాలని ఇక్కడ అఖిల పక్షం రూపొందించినప్పటికీ ఇంకా దళారుల నుంచి, సబ్ కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు భారీ మొత్తంలోనే రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఒక నిజ నిర్ధారణ కమిటీ ఇచ్చిన నివేదిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటుందా... అనే చర్చలు జరుగుతున్నాయి. ఇది ఇలా ఉండగా, ఎంఐఎం పార్టీ ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని రాష్ట్ర హోం మంత్రికి లేఖ రాశారు. కాగా సిపిఐఎంఎల్ ప్రజా పంథా, సిపిఐఎంఎల్ న్యూడెమో క్రసీ పార్టీలు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయ విచారణ జరిపించి బాధితులకు వెంటనే న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచకుండా త్వరిగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 50 అర్జీలు రాగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 23, ఇతర శాకలకు సంబంధించి 27 దరఖాస్తులు వచ్చాయని, ఎక్కువగా పెన్షన్, భూ సంబంధిత సమస్యలపై అర్జీలు ఇచ్చారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులున్నారు.

# పోలీస్ రిలేటెడ్ షార్ట్ ఫిలిం విజేతలకు బహుమతుల ప్రధానం



**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీస్ రిలేటెడ్ షార్ట్ ఫిలిం కాంపిటీషన్లో విజేతలకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే బహుమతులు అందజేశారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ రిలేటెడ్ షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ కాంపిటీషన్, విద్యార్థినీ విద్యార్థులకు కేటగిరీ-1, కేటగిరీ-2లో ఆన్‌లైన్ వ్యాసరచన(తెలుగు, ఇంగ్లీష్) పోటీలు మరియు పోలీసు పర్సనల్స్ వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రశంసా పత్రాలు మరియు మెమోంటో పురస్కారం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచి డిఎస్పీ రవికుమార్, సిఐ సర్వర్, ఆర్ఐ రజనీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు మంజూరు

**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి 1 కోటి 60 లక్షల నిధులు మంజూరైనట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రతిపాదనల మేరకు వ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మార్కెట్‌యార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు.ఈ మేరకు మంజూరు పత్రాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్‌కు అందజేశారు.షెడ్డు నిర్మాణానికి 60 లక్షలు,ఓపెన్ షెడ్డుకు 20 లక్షలు,కార్యాలయానికి 60 లక్షలు,పబ్లిక్ టాయిలెట్స్‌కు 15 లక్షలు,ఎలాక్ట్రిసిటీ కోసం 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ తెలిపారు.మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్,వ్యవసాయ శాఖమంత్రి నిరంజన్‌రెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్,డైరెక్టర్లు,మండల ప్రజాప్రతినిధులు,రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



## సర్దార్ వల్లబాయ్ జయంతి వేడుకలు

రామగిరి, అక్టోబర్31, ప్రభాతవార్త



ప్రతి సంవత్సరం సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని 31న పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవంను నిర్వహించుకోవడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఆర్జీ3, ఏపిఎ జీయంలు వేడుకలును నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే సోమవారం సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని (జాతీయ ఐక్యత దినోత్సవం)ను పురస్కరించుకొని ఆర్జీ3 జీయం కార్యలయం ఆవరణలో ఉద్యోగులతో కలిసి ఆర్జీ3, ఏపిఎలు జీయంలు తన్నీరు వెంకటేశ్వరరావు, ఎన్వికె శ్రీనివాస్‌లు మాట్లాడారు. దేశ ప్రజల్లో మనమంతా భారతీయులమనే భావనను సుస్థిరం చేసిన మహనీయుడు సర్దార్ వల్లబాయ్ పటేల్ అని వారు పేర్కోన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం ఉద్యోగులతో జాతీయ ఐక్యత దినోత్సవంను పురస్కరించుకొని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్జీ3 ఏరియా గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు గౌతవ శంకరయ్య, ఎస్ఓటూ జీయంలు గుంజపడిగే రఘుపతి, బైద్య, వివిధ అధికారులు ఏపిఎ ఏరియా ఇంజనీరు సీతరామం, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ, సివిల్ ఏఈ పద్మరాజు, శ్రీనివాసులు, జైనులబద్దిన్, చంద్రశేఖర్, విలాస్ శ్రీనివాస్ పొద్దారు, సుధాకర్, షషీ, సత్యనారాయణ, ఐలయ్య, తదితర అధికారులున్నారు.

## మునుగోడులో తెరాసా గెలుపును ఆపలేరు

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త.



మునుగోడు నియోజక వర్గంలో తెరాసా గెలుపును ఎవరూ ఆపలేరని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం మునుగోడు నియోజక వర్గం చుండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో తెరాసా అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజగోపాల్ రెడ్డి తన స్వార్థ రాజకీయాల కోసమే, కాంట్రాక్టుల కోసమే మునుగోడులో ఉప ఎన్నిక తీసుకు వచ్చారని అన్నారు. మునుగోడు అభివృద్ధి జరగాలంటే తెరాసా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. చైతన్యవంతులైన మునుగోడు ఓటర్లు బిజెపికి, రాజగోపాల్ రెడ్డికి ఈ ఉప ఎన్నికలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఉప ఎన్నికల్లో తెరాసా పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ, రాగంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో ఆద్వర్యంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని అన్నారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వం వడ్లు ఏ గ్రేడుకు 2060 రూపాయలు, బి గ్రెడుకు 2040 మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు. రైతులు నాణ్యమైన దాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేసేలా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. దళారులను రైతు కల్లాల కాడికి వచ్చి 1600 రూపాయలు కొంటున్నారని అన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.

# ఆర్జీ 2లో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సర్దార్ వల్లాభాయ్ పటేల్ 147వ జయంతిని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో సోమ వారం జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహార్ హాజరై అధికారులు, ఉద్యోగులచే జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు భారత దేశాన్ని ఇలా చూస్తున్నామంటే అందకు సర్దార్ వల్లాభాయ్ పటేల్ రాజనీతిజ్ఞత, ఆయన ఉక్కు సంకల్పమే కారణమని అన్నారు.

**విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రతిజ్ఞ...**

విజిలెన్స్ అవగాహణ వారోత్సవాలను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 జిఎం



కార్యాలయంలో జిఎం ఎ.మనోహార్ ఉద్యోగులు, అధికారులచే విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత భారత దేశం - అభివృద్ధి చెందిన దేశం అనే నినాదంతో ఈ సారి వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం పర్సనల్, అదికార ప్రతిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, ఏరియా పర్యావరణాధికారి రాజిరెడ్డి, ఫైనాన్స్ మెనేజర్ ధన లక్ష్మిభాయ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, ఏరియా సర్వే అధికారి బివివి.ప్రసాద్ రావు, ఐటి మెనేజర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే జరిమానాలు

### -పెద్దపల్లి ఏసీపీ సారంగపాణి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రతిఒక్కరు ట్రాఫిక్ నియ మాలను పాటించా లని, నంబరు ప్లేటు లేకుండా వాహదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని పెద్దపల్లి ఏసీపీ సారంగపాణి అన్నారు. సుల్తానా బాద్‌లో తెలంగాణ చౌరస్తా వద్ద పోలీస్ అధికారులు వాహనాల తనిఖీ చేపట్టి, నంబరు ప్లేట్లు లేని 71వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నంబరు ప్లేటు అమర్చు కోవాలన్నారు. నంబరు ప్లేటు లేకుండా వాహనాలు నడపడం చట్టరిత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే జరిమానాలు తప్పవన్నారు. పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతినిత్య వాహనాల తనిఖీతో పాటు బ్రీత్ అనలైజర్ ద్వారా తనిఖీలు నిర్వహి స్తున్నామన్నారు. మధ్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు. తనిఖీలలో సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు ఉపేందర్, వినితతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు దాన్యం దళారులకు అమ్మవద్దు

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని దళారులకు విక్రయించి మోసపోవద్దని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌అన్నారు. ఈ మేరకు సోమవారం రామడుగు, కొక్కెరకుంట సింగిల్ విండోల ఆద్వర్యంలో శానగర్ కొక్కెరకుంట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని అన్నారు. ఐకెపి కేంద్రాలకు ధాన్యంతీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహకులు అన్నివిధాలా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వం వడ్లు ఏ గ్రేడుకు 2060 రూపాయలు, బి గ్రేడుకు 2040 మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు. చివరిగింజ వరకు ధాన్యం కొనుగోలు చేసేలా అన్ని చర్యలు తీసుకుంటామనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్లు వీర్ల వెంకటేశ్వరరావు, మురళికృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మాజి ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, సర్పంచ్‌లు అభిషేక్ రెడ్డి, సైండ్ల కవిత, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



తహసీల్దార్ కార్యాలయంలో ఇల్లందకుంట మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి వేడుకలను మండల తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారత ఐక్యతా దినోత్సవంను భారత ప్రథమ హోంశాఖా మంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి రోజైన అక్టోబర్ 31న జరుపుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కార్యాలయ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శశికుమార్, ధరణి ఆపరేటర్ దేవేందర్, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :**

సర్ధార్ వల్లభాయ్‌పటేల్ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్ధార్ వల్లభాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, గూడెపు ఓదెలు, కొడం శ్రీనివాస్, కళ్ళెం తిరుపతి రెడ్డి, మదన్‌రావు, అరెల్లి రమేష్, వీరారెడ్డి, రాంరెడ్డి, కిషన్‌రెడ్డి, భోగం సాయిరామ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ది శివ, సుమన్, రమేష్, అజయ్, అనిల్, ఎన్ఎస్‌యూఐ నాయకులు చతల్ల మధు, గుండారపు సాయి, బుర్ర శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులపై వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కార్మికుల హక్కులపై బిఎన్ఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఐలయ్య పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లు మీసేవా సభ్యత్వం రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డు నుండి బోగస్ కార్డులు రద్దు చేయాలని, 50సంవత్సరాల నిండిన కార్మికానికి రూ. 5వేలు పెన్షన్ ఇవ్వాలని, అర్హులైన కార్మికులకు రూ. 10లక్షలు బైకులివ్వాలన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికునికి రూ. 15లక్షలు అంగవైకల్యం కలిగిన కార్మికునికి రూ. 6లక్షలు, భవన నిర్మాణ కార్మికుల పిల్లలకి ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకమ్మరావు, శ్రీను, శ్రీనివాస్, నాగరాజు, వెంకటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు మహిళకు ఘన నివాళులు

**- ఇందిరా గాంధీకి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ నేతలు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ భారత మాజీ, మొట్టమొదటి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఆమె చేసిన 20 సూత్రాల పథకాలను కొనియాడారు. ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిస్తూ మనుమడు భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల నర్సింగంగౌడ్, కటకం రాజు, కొత్త రవి, గుగ్గిళ్ల శ్రీకాంత్, మునిగల రాజు, చుక్క శేఖర్, ఎడమల ప్రతాప్‌రెడ్డి, తక్కల రాములు, ఆరెపల్లి బాలు, బండి పర్శరాం, గుగ్గిళ్ల భరత్ పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం 2016లో ప్రవేశపెట్టిన జీవన భృతిని ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలి

**- కాటఫ్ తేదీని ఎత్తివేయాలి**

**- బిఎల్‌టియు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టియు యూనియన్ జిల్లా కార్యాలయంలో బీడీ కార్మికుల ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టియు యూనియన్ జిల్లా అధ్యక్షులు ముద్రకోల ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2016 జీవన భృతి అందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేసి, ఫిబ్రవరి 28, 2014 తేదీ కాటఫ్ తేదీని ఎత్తివేయాలన్నారు. బీడీ కార్మికులు అనేక దఫాలుగా దరఖాస్తులు ఇచ్చిన కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని మండిపడ్డారు. బీడీ కార్మికులు జీవన భృతి పెన్షన్ అమలుకు నోచుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కార్మికులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 2016 రూపాయలు జీవన భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూంలో బీడీ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని లేనిపక్షంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు మంజుల, లావణ్య, లక్ష్మి, సుమలత, బాలమణి, మానస, నవ్య, లక్ష్మి, జ్యోతి, మమత తదితరులు కార్మికులు పాల్గొన్నారు.




## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

భారతదేశాన్ని మొత్తం ఏకతాటిపై తీసుకువచ్చిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌దని ఎంపీపీ పడగల మానస రాజు అన్నారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఎంపీపీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి మొదటి ఉప ప్రధానిగా, హోంశాఖ మంత్రిగా ప్రజలకు దేశానికి ఎనలేని సేవ చేశారని తెలిపారు. అనంతరం ఎంపీడీవో లచ్చాలు మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని, దేశమంతటా జాతీయ సమైక్యత దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. వల్లభాయ్ పటేల్ దేశమంతటా స్వతంత్ర రాజ్యాలుగా ఉన్న 562 సంస్థానాలను మొత్తం దేశంలో విలీనం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. ఆనాటి నిజాం నిరంకుశ పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు కల్పించిన గొప్ప మహనీయుడని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నాగరాజు, సీనియర్ అసిస్టెంట్, మండల పరిషత్ సిబ్బంది, నవీన్, బాబా, మల్లయ్య పాల్గొన్నారు.



## విద్యుత్ నియంత్రణ మండలితో ముఖాముఖి

**- సెస్ వినియోగదారుల ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి**

**- పులి లక్ష్మీపతి**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

విద్యుత్ నియంత్రణ మండలితో నవంబర్ 1 మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి చర్చ కొనసాగుతుందని, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పులి లక్ష్మీపతి సోమవారం మండల కేంద్రంలోని మార్కండేయ గుడి ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పులి లక్ష్మీపతి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల సెస్‌కు సంబంధించి విద్యుత్ సరఫరా, ఎస్టిమేషన్, పాత కనెక్షన్లు, కొత్త కనెక్షన్లు తీసుకోవడం, తప్పుడు బిల్లులు రావడం, మొదలైన తదితర సమస్యల మీద విద్యుత్ నియంత్రన మండలితో విద్యుత్ వినియోగదారుల ముఖాముఖి కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ ఈఆర్సీ చైర్మన్ వస్తున్నారని, ఈ అవకాశాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ వినియోగదారులు వినియోగించుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా ద్వారా అధిక బిల్లులు రావడం గానీ, కనెక్షన్లలో ఇబ్బందులు గానీ ఏవైనా లంచాలు బాధలు గానీ ఉన్నట్లయితే వినియోగదారులు ఈ సమావేశంలో లేవనెత్తాలని మాట్లాడారు. ఇట్టి ముఖాముఖి చర్చకు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, విద్యుత్ ప్రతినిధులు, వినియోగదారులు తరలివచ్చి తమతమ సమస్యలు పరిష్కారం చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షుడు జోగినిపల్లి సంపత్‌రావు, జిల్లా కార్యదర్శి బియ్యంకార్ శ్రీనివాస్, జిల్లా సభ్యుడు చిప్ప దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గింజను కొంటాం

**- రైతులు దళారులను నమ్మవద్దు**

**- ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో సిరిసిల్ల ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు దళారీలకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జక్కుల రవీందర్, ఎంపిటిసి నలువాల రేణుక జలంధర్‌రెడ్డి, స్థానిక డైరెక్టర్ వుమ్మరెడ్డి సత్యనారాయణరెడ్డి, సిఈవో బుర్ర నరేష్‌గౌడ్, బియ్యాల కొండల్‌రావు, అనంతరెడ్డి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రుక్మిణి వేణుగోపాలకృష్ణ స్వామి కళ్యాణం

**- హాజరైన జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

సిరిసిల్ల పట్టణంలోని చన్న బోనాల గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో రుక్మిణి వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల



పండువగా సోమవారం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో భాగంగా నిత్య పూజ, కుంభాభిషేకం, గణపతిపూజ, నవగ్రహ ఆరాధన, ఉత్సవ మూర్తుల ఊరేగింపు, స్వామివారి కళ్యాణ మహోత్సవం, మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కళ్యాణ మహోత్సవానికి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, యాదవ సంఘం నేతలు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులు, గ్రామస్తులు కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*చందుర్తి, ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. చందుర్తి మండల కేంద్రంలో సింగిల్విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీపీ బైరగోని లావణ్య, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ సీజన్‌లో పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేపడుతామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి బ్యాంకు డైరెక్టర్ జలగం కిషన్‌రావు, సింగిల్విండో ఉపాధ్యక్షులు పుల్కం మోహన్, డైరెక్టర్లు మొగిలి రవి, గుడిసె రమేష్, పుల్కం లచ్చయ్య, నగరం శోభా శంకర్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పొన్నాల శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు పులి రేణుక సత్యం, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, తహసీల్దార్ మజీద్, ఎంపిడివో రవీందర్, కోఆప్షన్ సభ్యులు కమలాకర్, రైతు సమన్వయ కమిటి కన్వీనర్ లింగాల మల్లయ్య, నాయకులు మార్త గంగాధర్, సిరికొండ మల్లయ్య, చిర్రం తిరుపతి, లక్కర్సు రాజేశం, దీకొండ తిరుపతిరావు, పోతరాజు నాగేష్, మర్రి మల్లేశం, సింగిల్విండో సిఈవో ఎగుమామిడి గంగారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరా గాంధీ, సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి వేడుకలు

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>

కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ, సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. గోదావరి ఖని గాంధీ నగర్ వంకబెండు సర్కిల్లో గల ఇందిరా గాంధీ విగ్రహానికి, అదేవిధంగా ప్రధాన చౌరస్తాలో సర్దార్ వల్లాభాయ్ పటేల్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను స్మరిస్తూ కొనియాడారు. కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ బిసి విభాగం అధ్యక్షులు గట్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల



రాజేష్, మాదరవేన రవి కుమార్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా, ముదాం శ్రీను, బిసి సెల్ నాయకులు సుతారి లక్ష్మణ్‌బాబు, రవి యాదవ్, సొన్నాయిల లింగయ్య, గుడికందుల రవి, ఎస్సీ సెల్ నాయకులు పంజా శ్రీనివాస్, మైనారిటీ సెల్ నాయకులు నజీమోద్దిన్, ఫజల్, యూత్ కాంగ్రెస్ నాయకులు నజీమోద్దిన్, కౌటం సతీష్, యాకుబ్, ఎంచర్ల మహేష్, అడప కిరణ్, రహీం, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఉదయ్ రాజ్, దుర్గాప్రసాద్, ఊట్ల కిరణ్, బెంద్రం రాజిరెడ్డి, యాకుబ్, కీర్తి నాగరాజు, ఆడేపు దశరథం, బూర్ల రవి, ఎర్ర మధు, సది, రమేష్, మహేష్, కార్తీక్, వంశీ, పాషా, రామన్ బాబు తదితరులున్నారు.

## జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాపర్స్‌అధ్వర్యంలో ఫోటోగ్రఫీ శిక్షణ

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా ఫోట్ అండ్ వీడియోగ్రఫర్‌లకు సోమవారం శిక్షణ కేంద్రం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ మాట్లాడుతూ ఫోటో గ్రఫిలో ప్రతిరోజు కోత్త అంశలను నేర్చుకోవాలని అన్నారు. ఫోటో గ్రఫి శిక్షణలో 250మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకి, జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి సురేష్, గౌరవ అధ్యక్షుడు బోడ రవి, కార్తిక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

<u>పెగడపల్లి- ప్రభాతవార్త :</u>



మండలంలోని బతికపెల్లి గ్రామంలో వికలాంగులకు సోమవారం ట్రైసైకిళ్లను జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు అందె వెంకటేశం, మైనార్టీ అధ్యక్షులు షేక్ షేకీల్, నాయకులు మడిగల మనోహర్, లక్ష్మణ్, లచ్చయ్య, రవి, మల్లయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి కళాశాల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత ర్యాలీ

<u>సుల్తానాబాద్, ప్రభాతవార్త:</u>




సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పుస్కరించు కుని కళాశాల వాలం టరీలు విధ్యార్థులు, జాతీయ ఐక్యత ర్యాలీ పట్టణ వీధులలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ శశాంక జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి మాట్లాడతూ సర్దార్ వల్లభాయ్‌పటేల్ ఆశయాలను విద్యార్థులు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ శ్రావణ్, అధ్యాపక బృందం, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణిలో విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>




సింగరేణిలో విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 6 వరకు ఈ వారోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో జీఎం కల్వల నారాయణ ముఖ్య అతిథిగా హాజరై విజిలెన్స్ వారోత్సవాల ప్రతిజ్ఞను అధికారులు, ఉద్యోగులతో చేయించారు. అవినీతి రహిత భారత దేశం- అభివృద్ధి చెందిన దేశం అనే నినాదంతో ఈ సంవత్సరం విజిలెన్స్ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

**జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు...**

సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం కల్వల నారాయణ హాజరై అధికారులు, ఉద్యోగులతో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో అధికారులు జగన్మోహన్ రావు, రాంమోహన్, లక్ష్మి నారా యణ, బంగారు సారంగపాణి, డేవిడ్, ప్రవీణ్, రామక్రిష్ణ, సైదులు, ఆంజ నేయులు, బాలసుబ్రహ్మణ్యం, సలీం, వీరారెడ్డి తదితరు లున్నారు.

## రాచపల్లిలో సివిల్‌రైట్స్‌డే

<u>ప్రభాతవార్త, ఇల్లందకుంట :</u>



ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై, పౌరహక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గిఉండాలని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలసి జీవించాలని సూచించారు. దళిత కాలనీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి.మాధవితో పాటు గ్రామ సర్పంచ్ బూస ఆదిలక్ష్మి, పంచాయితీ సెక్రటరీ రాజేశ్వరరావు, ఏఈఓ రాకేష్, వీఆర్ఏలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

<u>ప్రభాతవార్త, జమ్మికుంట :</u>

బాలవికాస స్వచ్ఛంద సేవా ఆధ్వర్యంలో అనాథ వృద్ధుల ఆదరణ దినోత్సవం సందర్భంగా అనాథ వృద్ధులకు నిత్యావసర వస్తువులు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాలవికాస సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ పాతకాల రమేష్, బాలవికాస సంస్థ జమ్మికుంట మండల ప్రధాన కోఆర్డినేటర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్‌లు సరోజన, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన కార్పొరేటర్

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>



రామగుండం కార్పొరేషన్ 32వ డివిజన్‌లో 30లక్షల రూపాయల నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ అయిత శివ కుమార్ భూమి పూజ చేసి సోమవారం పనులను ప్రారంభించారు. డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ సహకరిస్తున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావుకు ఈ సందర్భంగా కార్పొరేటర్ అయిత శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

## ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### -గోదావరిఖనిలో పతాకాల ఆవిష్కరణ

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>

ఎఐటియుసి 102వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని



వేడుకలను గోదావరిఖనిలో ఘనంగా నిర్వ హించారు. గోదావరి ఖనిలో నగర సమితి ఆధ్వ ర్యంలో చౌరస్తా, కూరగాయల మార్కెట్‌లో సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్, ఎఐటి యుసి సీనియర్ నాయకులు బోడకుంట కనకయ్యలు ఎఐటియుసి పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు కనకరాజ్, ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్, హమాలీ సంఘం నాయకులు ఎం.ఎ.గౌస్‌లు మాట్లాడారు. నాటి నుంచి నేటి వరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో దేశంలో ఉన్న సంఘటిత, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి చరిత్ర ఎఐటియుసిదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, అబ్దుల్ కరీం, చంద్రశేఖర్, మాటేటి శంకర్, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, వై.లెనిన్, జగన్, పడాల కనకరాజ్, దాసరి రామస్వామి, సల్ల రవీందర్, తాళ్లపల్లి సురేందర్, కండె లక్ష్మణ్ తదితరులున్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

<u>ప్రభాతవార్త, ఇల్లందకుంట :</u>



ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను సోమవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గూడెపు ఓదెలు మాట్లాడుతూ తొలి మహిళా ప్రధానిగా బడుగు బలహీన వర్గాల పేదరికం రూపుమాపడానికి ' గరీభీ హటావో ' , 20 సూత్రాల పథకంతో అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు. భారతదేశ మహిళలకు స్ఫూర్తి ప్రధాతగా ఉక్కు మహిళగా ఆదర్శంగా నిలిచారన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, గూడెపు ఓదెలు, కొడం శ్రీనివాస్, కళ్యాం తిరుపతి రెడ్డి, మదన్‌రావు, అరెల్లి రమేష్, వీరారెడ్డి, రాంరెడ్డి, కిషన్‌రెడ్డి, భోగం సాయిరామ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ది శివ, సుమన్, రమేష్, అజయ్, అనిల్, ఎన్ఎస్‌యూఐ నాయకులు చతల్ల మధు, గుండారపు సాయి, బుర్ర శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**- కలెక్టర్ రాహుల్‌రాజ్**

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త



జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్‌లోని తన చాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అర్జిదారుల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజా వాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అర్జీదారులను కార్యాలయాల చుట్టు తిప్పకుండా క్షేత్రస్థాయిలో పక్కాగా విచారణ చేపట్టి వారికి న్యాయం చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజా వాణిలో భూములపై ఎక్కువగా అర్జిలు వచ్చాయని తెలిపారు. వీటితో పాటు పింఛన్‌లు మంజూరు చేయాలని, ఉద్యోగాలు కల్పించాలని పలువురు ఆర్జి పెట్టుకున్నారు.

### పోడు భూముల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి..

జిల్లాలో పోడు వ్యవసాయ సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం పట్టాలు అందించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టినే సర్వేను క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అటవీశాఖ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్‌లోని తన చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి అటవీ, సంబంధితశాఖ అదికారులతో పోడు భూములపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ఓఎఫ్ఆర్ చట్టం నియమ నిబంధనలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా నిక్షాక్షపాతంగా సర్వే చేపట్టాలని అధికారులను అదేశించారు. సర్వే నిర్వహిణ కోసం జిల్లా వ్యాప్తంగా 100 సర్వే బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని సర్వే బృందాలు ప్రతీరోజు వెయ్యి దరఖాస్తులను పరిశీలించాలని, నవంబర్ 25లోపు ఈ సర్వేను పూర్తిచేయాలని సూచించారు.

ఈ సర్వేలో అటవీశాఖ అధికారుల పాత్ర ప్రాముఖ్యత ఉంటుందని ఈ మేరకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనులు పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమీక్షలో కాగజ్‌నగర్ అటవీ డివిజన్ అధికారి , జిల్లాలోని రేంజ్ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త



సైబర్ నేరాలపై విద్యార్థులు తగిన అవగాహన కల్గి ఉండాలని షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కుమ్రం భీం జిల్లా ఎస్పీ కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్, జడ్పిహెచ్ఎస్ పెట్రోల్‌పంప్ పాఠశాల, శ్రీ విశ్వశాంతి హైస్కూల్ విద్యార్థులకు షీటీం, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్, కానిస్టేబుల్‌లు, సునిత, రమాదేవిలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్‌నేరాలు పెరుగుతున్నాయని, సైబర్ నేరస్థులు తమ పంతా మారుస్తూ అనేక రకాల మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ విషయమై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్‌లైన్ లాటరీ తగిలిందంటూ ఆకర్షనీయమైన మోసాలకు పాల్పడుతున్నారని, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఎలాంటి లింకులను ఓపెన్ చేయవద్దని చెప్పారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వొద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు పాటు సంబంధిత బ్యాంకులకు సమాచారం అందించాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే సమాచారం ఇవ్వొదని, అన్నారు. బాలికలపై, విద్యార్థులపై, మహిళలపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవరిస్తే ,అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని అదే విధంగా క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేయాలని లేదా షీటీ జిల్లా నెం. 8333986783కు కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్లతో ప్రతీ ఒక్కరు సైబర్ నైరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్షినర్సింహం, వైస్ ప్రిన్సిపల్ రాజు, అధ్యాపకులు జనార్ధన్, కళాశాల మహిళా రక్షణ విభాగం ఇంచార్జి రోజ్‌మేరి, ఆయా పాఠశాల, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతను కాపాడేందుకు కలిసి కట్టుగా రావాలి

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త

దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు అందరూ కలిసి కట్టుగా రావాలని దీని కోసం ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. సోమవారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ ఆవరణంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, డీఆర్ఓ సురేష్‌తో కలిసి సర్దార్‌వల్లాభాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ సమైక్యతను కాపాడడం ప్రతీ ఒక్కరు బాధ్యతా తీసుకోవాలని దేశమంతా ఒక్కటే మనమంతా భారతీయులం అనే భావన ప్రజల్లో తీసుకొచ్చిన దేశ ప్రథమ హోంమంత్రి సర్దార్ వల్లాభాయ్‌పటేల్ జయంతి రోజును జాయతీ సమైక్యత దినోత్సవంగా జరుపుకుంటామని గుర్తుచేశారు. వల్లాభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని భావితరాలు ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడతామని, దేశ అంతర్గత భద్రతను పటిష్టపర్చేందుకు తోడ్పడతామని ఉద్యోగులచే ప్రతిజ్ఞన చేయించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ రమేష్, సీపీఓ రవీందర్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.




## భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారికి వినతి

కాగజ్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త



21వ హనుమాన్ పాదయాత్ర కాగజ్‌నగర్ నుండి సిర్పూర్(టి)లోని టోంకిని సిద్ధి హనుమాన్ ఆలయం వరకు పాదయాత్రను పురస్కరించుకుని మార్గ మధ్యంలో ఉన్న అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్న సమాచారంతో అటవీ అధికారులను పులి సంచారం ఉన్న ప్రాంతంలో నిఘాపెట్టి భద్రత కల్పించాలని సోమవారం భజరంగ్‌దల్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యలో అటవీశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, హరినాథ్, తిరుపతి, కార్తీక్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## కృత్రిమ కాళ్లు ఉచితంగా ఇచ్చుటకు ఎంపిక శిబిరం

వాంకిడి, ప్రభాతవార్త

కత్రిమ కాళ్లు ఉచితంగా ఇచ్చుటకు ఎంపిక శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్, ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తుగా మధుమేహ వ్యాధి వల్ల కాళ్లు కోల్పోయిన దివ్యాంగులకు జైపూర్ పరిజ్ఞానంతో తయారు చేయబడిన కృత్రిమ కాళ్లు ఉచితంగా ఇచ్చుటకు పోలీస్ ఆధ్వర్యంలో దివ్యాంగులను ఎంపిక చేసే కార్యక్రమం చేతన ఫౌండేషన్ సహకారంతో ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ముందుగా నమోదు చేసుకున్న వారికి మాత్రమే కృత్రిమ కాళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అవసరమైన వారు 7032463001, 9440900665, 9440795060 సెల్ నెంబర్లను సంప్రదించి పేర్లు, ఆధార్ నెంబర్ నమోదు చేసుకోవాలని అన్నారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





## ఎంపీపీఎస్ చింతగూడ పాఠశాలకు బీరువా అందజేత

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని ఎంపీపీఎస్ చింతగూడ పాఠశాలకు సోమవారం గోదావరిఖనికి చెందిన వాస్తవ్యులు ఆవుల పద్మ- రవిలు బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ రెండవ కుమారుడు ఆవుల యశ్వంత్ పుట్టిన రోజును పురస్కరించుకుని అతని జ్ఞాపకార్థం పాఠశాలకు బీరువాను అందజేసినట్లు వారు తెలిపారు. పాఠశాలకు బీరువాను అందించిన ఆవుల రవి-పద్మలను ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జాడి సంగీత, చింతగూడ మాజీ ఎంపీటిసి నికూరె నాగేందర్, కొమ్ము చంద్రమౌళి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమ్ము లక్ష్మినారాయణ, కోయవాగు గ్రామ పెద్దలు చింతపురి మల్లేష్, ఉపాధ్యాయులు తలండి లక్ష్మణ్, నాగమణి, భాగ్యలక్ష్మి, కవిత, స్రవంతి, కీర్తన, పాఠశాల వంట సిబ్బంది గంగా, వీరమణి, అంగన్‌వాడీ ఆయా రజిత, తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవంపై అవగాహన

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త



పెంచికల్‌పేట్ మండలంలోని దరొగపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం రోజున పౌరహక్కుల దినోత్సవంపై తహసీల్దార్ సరిత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ భారతరాజ్యంగంలోని పౌరులకు గల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏఎస్ఐ గంగారాం, ఎంఆర్ఐ గోపాల్, సురేష్, సర్పంచ్ సాద్గరి దేవాజి, పంచాయతీ కార్యదర్శి, కానిస్టేబుల్, వీఆర్ఏ, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

జైనూర్, ప్రభాతవార్త

మండలంలోని శివ్‌నూర్ గ్రామానికి చెందిన ఆడె సచిన్ కుటుంబాన్ని లంబాడ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జాదవ్‌రాజ్‌కుమార్ పరామర్శించారు. సోమవారం శివ్‌నూర్ గ్రామానికి సందర్శించి ఇటీవల పురుగుల మందు పంటపై చల్లిస్తు ప్రమాదవశాత్తు మృతిచెందిన ఆడె సచిత్ కుటింభీకులను కలిశారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. సచిన్ మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సంఘం తరపున ఆర్థిక సహకరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ గణపతి, రాష్ట్ర నాయకులు కిరణ్, శ్రావణ్, తదితరులు ఉన్నారు.



# మంచిర్యాల వార్త

# లైజనింగ్ ఆఫీసర్‌గా బాబుజాదవ్

## * నియామకపత్రాన్ని అందజేసిన మందమర్రి ఏరియా జీఎం

మంచిర్యాల, ప్రభాతవార్త

మందమర్రి ఏరియాలోని కాసిపేట-1 గనిలో డిప్యూటి ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న బాబుజాదవ్‌ను ఇటీవల లైజనింగ్ ఆఫీసర్‌గా ఎన్నిక కావడం జరిగింది. దానికి సంబంధించిన నియామక పత్రాన్ని మందమర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ సమక్షంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి గిరిజనుల ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ పంతులా నాయక్ పాల్గొన్నారు. అనంతరం లైజనింగ్ ఆఫీసర్‌గా ఎన్నికైన బాబుజాదవ్‌ను జీఎం చింతల శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందుకున్న లైజనింగ్ ఆఫీసర్ బాబుజాదవ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు, గిరిజన కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.


సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌ను సన్మానిస్తున్న జీఎం


లైజనింగ్ ఆఫీసర్ బాబుజాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం


లైజనింగ్ ఆఫీసర్‌గా నియామక పత్రాన్ని అందజేస్తున్న జీఎం

## ఈస్‌గాం శివాలయంలో ప్రత్యేక పూజలు

**- పాల్గొన్న జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు రుక్మిణి దంపతులు**

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా తెల్లవారు జామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కుమ్రం భీం జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు సతీమణి రుక్మిణి దంపతులు పాల్గొని శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈస్‌గాం సర్పంచ్ మల్లేష్ దంపతులు, ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు. అదే విధంగా మధ్యాహ్నం వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో భక్తులచే శివ మల్లన్న స్వామికి రుద్రాభిషేకం చేయించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకే కమ్యూనిటి కాంటాక్ట్

**- డీఎస్పి జీవన్‌రెడ్డి**

లక్ష్మణచందా,ప్రభాతవార్త



మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకే కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం చేపట్టినట్లు నిర్మల్ డిఎస్పి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ధర్మారం గ్రామంలో డీఎస్పి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో తనిఖీలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో సరైన ధృవపత్రాలు లేని 100 ద్విచక్ర వాహనాలను, 2 ఆటోలు, 3 కార్లు, 1 మహేంద్ర జీపులను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు గ్రామంలో సీసీ కెమెరాలు ఉండటం వల్ల ఇటీవల జరిగిన వ్యక్తిపై జరిగిన దాడిలో నిందితుల్ని త్వరగా పట్టుకొని కోర్టుకు హాజరు పరిచామని అన్నారు. అలాగే ప్రతీ ఒక్కరు వాహనాల అన్ని ధృవపత్రాలను కల్గి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ ప్రతీ ఒక్కరు ధరించాలని సూచించారు. కంప్యూటర్‌తో పోటీపడుతున్న ఈ ఆధునిక యువకంలో కొందరు ఇంకా మంత్రాలు ఉన్నాయని మూడనమ్మకాలను నమ్ముతున్నారని అన్నారు. అనారోగ్య బారిన పడితే వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకోవాలని సూచించారు. ఇందలో సర్పంచ్ రాజేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ధర్మన్న, సోన్ సీఐ రామ్ నర్సింహరెడ్డి, ఎస్ఐలు రాహుల్ గైక్వాడ్, అశోక్, రవీందర్, ఏఎస్ఐలు, కానిస్టేబుల్‌లు, 14 సీపీలు తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకం

**- నెంబర్ ప్లేట్‌లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి**

**- రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



నేరాల నియంత్రణ, పరిశోధనలో సిసి కెమెరాల పాత్ర కీలకమని రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను సోమవారం రామగుండం సిపి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ సహకారంతో సిసి కెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనల ప్రకారం వాహనాలకు నెంబర్ ప్లేట్‌లను అమర్చుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్‌లు లేని వాహనాలను నేరస్తులు వినియోగించడం వల్ల నేరాల పరిశోధన ఆలస్యం అయ్యే అవకాశం ఉందని, కమీషనరేట్ సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి నెంబర్ ప్లేట్‌లు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. సిసి కెమెరాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులకు సిపి చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. వాహన యజమానులు తమ వాహనాలను విక్రయించినప్పుడు వాహన ధృవపత్రాలు కొనుగోలుదారులు వారి పేరు మీదకు మార్చుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అచల్ మహాజన్, మంచిర్యాల ఏసిపి తిరుపతి రెడ్డి, మంచిర్యాల రూరల్ సిఐ టి.సంజీవ్, సిసిసి నస్పూర్ ఎస్ఐ టి.శ్రీనివాస్, నస్పూర్ మున్సిపల్ కమిషనర్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ ఛైర్మన్ తోట శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా ఎస్వోటు జియం త్యాగరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

జన్నారం, ప్రభాతవార్త :

జన్నారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో ఇట్యాల కిషన్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సార్వభౌమత్వాన్ని ఐక్యతను చాటడానికి భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్ధార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని, ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ జాతీయ సమైక్యతా దినోత్సవంగా ప్రకటించారని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని రెవెన్యూ సిబ్బంది అందరూ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఇట్యాల కిషన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ భానుకిరణ్, గంగరాజు, ఎంసిలు సురేష్, సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ సందేశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన గుంతలను వెంటనే పూడ్చాలి

జన్నారం, ప్రభాతవార్త :



మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు జన్నారం మండలం ఇందన్‌పల్లి గ్రామ సమీపంలో గల బ్రిడ్జి ప్రక్కన దాదాపు వంద మీటర్ల దూరం వరకు మట్టి కొట్టుకుపోయి పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. కానీ ఇంతవరకు అక్కడ ఎలాంటి మరమ్మత్తు పనులు చేపట్టలేదు. ప్రతీ రోజూ అధికారులు ఇటువైపు వెళ్తున్నా కూడా చూసీచూడనట్టు ఉంటున్నారని, ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ జన్నారం రావాలంటే ఈ రోడ్డు మీదుగా వస్తున్న కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని బిజేపి మండల అధ్యక్షుడు గోలి చందు అన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు దృష్టి పెట్టి ఈ గుంతలను పూడ్చి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోలి చందు, బిజేవైఎం నాయకుడు కొండపల్లి మహేష్, బిజెపి నాయకులు మందపల్లి వీరాచారి, జక్కుల సురేష్, యుగెందర్, చిట్టిబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## గాయపడ్డ బాధితుడికి ఆర్థిక సహాయం

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల కేంద్రానికి చెందిన రాజూరి శివకృష్ణ గత మూడు మాసాల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై మంచానికి పరిమితం



కాగా ఎన్నారై, ఎస్ఆర్ఆర్ ట్రావెల్స్ అధినేత మూడపల్లి గ్రామానికి చెందిన తిరుపతి 5 వేల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ శివయ్యను ఆదుకోవాలని సోషల్ మీడియాలో ప్రచారం చేయగా చందుర్తి గ్రామానికి చెందిన ఎన్నారై మోతె బాబు సహకారంతో ఎన్నారై గోలి తిరుపతి శివకృష్ణ మెరుగైన వైద్యానికి తనవంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన తండ్రి గోలి నర్సయ్య చేతుల మీదుగా బాధితునికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ ఆజీమ్, ఎన్నారై మోతె బాబు, నాయకులు పిట్టల బాబు, పులి నారాయణ, మహేష్, మధు పాల్గొన్నారు.

## ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త : భారతరత్న, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి వేడుకలను చందుర్తి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్



ఆధ్వర్యంలో పటేల్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లావణ్య మాట్లాడుతూ సర్దార్ పటేల్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. భారతదేశంలో అనేక సంస్థానాలను కలుపుకుంటూ భారతదేశ సమైక్యతను ఏర్పాటు చేసిన ఘనత పటేల్‌దేనన్నారు. ఆయన సేవలకు ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ సమైక్యత దినంగా జరుపుకుంటూ భారతదేశ అభివృద్ధికి పాటుపడేలా జాతీయ సమైక్యతకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రవీందర్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, కోఆప్షన్ బత్తుల కమలాకర్, రామన్నపేట సర్పంచ్ దుమ్ము ఆనంద్, నాయకులు బైరగోని రమేష్, ఏనుగు శ్రీనివాస్, కత్తి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మజీద్, ఉప తహసీల్దార్ గోపాల్, ఆర్ఐ రవి పాల్గొన్నారు.

## సనుగుల జిల్లా పరిషత్ పాఠశాలలో సభ్యత్వ నమోదు

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం సనుగుల జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ సభ్యత్వ నమోదును ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్టియు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మృతిచెందిన గీత కార్మికుడికి నివాళులు

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కొండ రాజశేఖర్‌గౌడ్(32) అనే గీత కార్మికుడు గత సంవత్సరం ప్రమాదవశాత్తూ తాటిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలై మంచానికే పరిమితమై ఆదివారం మృతిచెందగా సోమవారం రాజశేఖర్ గౌడ్ అంత్యక్రియలు బండపల్లిలో నిర్వహించగా చందుర్తి జడ్పీటిసి నాగం కుమార్, స్థానిక సర్పంచ్ న్యాత విజయ జార్జ్, కరీంనగర్ ట్రాఫిక్ సీఐ గుర్రం తిరుమల్‌గౌడ్, ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కాసారపు గంగాధర్, ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి, గౌడ సంఘ: అధ్యక్షులు కొండ లక్ష్మణ్‌గౌడ్, నాయకులు లింగంపల్లి బాబు, మల్యాల గంగనర్సయ్య, కటకం మల్లేశం, ముస్కు మల్లారెడ్డి, కటకం చంద్రయ్య, పల్లి మల్లేశం, బుర్ర వెంకటిగౌడ్, రవీందర్‌గౌడ్, గౌతంరాజు, మామిడి రాములు, దామోదర్, గడ్డం కరుణాకర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గంప కైలాసం తదితరులు రాజశేఖర్‌కు నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రాజశేఖర్‌కు కుమారులు లేకపోవడంతో చిన్నారి కూతురు చితికి నిప్పు పెట్టడం పలువురిని కలిచివేసింది.



## కిష్టంపేటలో రైతు అవగాహన సదస్సు

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం కిష్టంపేటలో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ



సందర్భంగా చైర్మన్ బాణాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఐక్యంగా ఉండి రైతు సంఘం బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ కోఆర్డినేటర్ డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ వ్యవసాయ ఉత్పత్తులకు విలువలను జోడించినప్పుడే మంచి లాభాలు వస్తాయన్నారు. అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలను రైతులకు వివరించారు. సేవ్స్ ప్రోగ్రాం మేనేజర్ కృష్ణ మాట్లాడుతూ రైతుల కంపెనీ మరిన్ని కార్యకలాపాలు విస్తరించుకొని రైతులకు భవిష్యత్తులో చేపట్టబోయే వ్యాపారాల గురించి రైతులతో చర్చించి వ్యాపార ప్రణాళిక చేయాలని కోరారు. అంతేకాకుండా రైతులు పంట పండించిన పంట ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిగుర్ల రాకేష్, మానస, శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు కోమటిరెడ్డి గంగారెడ్డి, అంబిరి ప్రభాకర్, సుకినె రజిత, శంకర్, రైతులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మున్సిపల్ సాధారణ సమావేశం

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సమావేశంలో మొదటగా ఎజెండాకు సంబంధించిన అంశాలను కౌన్సిల్ సభ్యులకు వివరించారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించి సమావేశంలో కౌన్సిల్ సభ్యులు చర్చించారు. దాదాపు మూడు గంటల పాటు కొనసాగిన సమావేశంలో 20 అంశాలకు సంబంధించిన ఎజెండాకు సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి మాట్లాడుతూ వేములవాడ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని త్వరలోనే వేములవాడ రూపురేఖలు మారుతాయని అన్నారు. కోట్ల రూపాయలతో పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పారిశుధ్యంపై జవాన్లు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌన్సిలర్లు వార్డులలో సమస్యల గురించి దృష్టికి తీసుకురాగానే వెంటనే సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, పాలకవర్గం సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు






## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### - వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త : వరి ధాన్యాన్ని, దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దని ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని



ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్యాక్స్ ఐర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులకు వరి ధాన్యాన్ని విక్రయించి మోసపోకూడదన్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2060 అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల అభివృద్ధికి, ప్యాక్స్ సహకరిస్తుందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ, రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న వైఖరిని ఖండించారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ లక్ష్మీకాంతరావు, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాస్‌రావు, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సర్పంచ్‌లు కటకం మల్లేశం, ఏష తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాండ్లు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం భక్తజన సందోహం

### - స్వామివారిని దర్శించుకున్న 50 వేల మంది భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రం సోమవారం భక్తులతో జనసందోహంగా మారింది. మొదటి కార్తీక సోమవారం కావడంతో భక్తులు




పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అశేష సంఖ్యలో హాజరైన భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయం ముందు రావి చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. తలనీలాలు, కోడెమొక్కులు చెల్లించుకున్నారు. కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు జరుపుకున్నారు. సోమవారం ఒక్కరోజే 30 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**ఆలయంలో ప్రత్యేక పూజలు...**

కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అర్చకులు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆలయంలోని కళ్యాణ మండపంలో వైభవంగా మహాలింగార్చన గావించారు.



## పోలీసు అధికారుల అధికారిక ఫోన్ నెంబర్లు మార్పు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని పోలీసు అధికారుల అధికారిక ఫోన్ నెంబర్లను మార్పు చేయడం జరిగిందని గతంలో పోలీసు అధికారుల వద్ద ఉన్న అధికారిక నెంబర్లు ఇకపై పనిచేయవని, ఇట్టి విషయాన్ని ముస్తాబాద్ మండల ప్రజలు గమనించాలని, నవంబర్ 1 నుండి కింద తెలుపబడిన కొత్త అధికారిక ఫోన్ నెంబర్లలో పోలీసు అధికారులు అందుబాటులో ఉంటారని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

**మారిన సెల్ ఫోన్ నెంబర్లు...**



ఎస్పీ రాజన్న సిరిసిల్ల 8712656400, అదనపు ఎస్పీ రాజన్న సిరిసిల్ల 8712656401, డీఎస్పీ సిరిసిల్ల 8712656365, సిరిసిల్ల టౌన్ సీఐ 8712656366, ఎస్ఐ-1 సిరిసిల్ల టౌన్ 8712656367, ఎస్ఐ -2 సిరిసిల్ల టౌన్ 8712656368, సిరిసిల్ల రూరల్ సర్కిల్ సిఐ 8712656369, తంగళపల్లి ఎస్ఐ 8712656370, ముస్తాబాద్ ఎస్ఐ 8712656371, ఇల్లంతకుంట ఎస్ఐ 8712656372, ఎల్లారెడ్డిపేట సర్కిల్ సిఐ 8712656373, ఎల్లారెడ్డిపేట ఎస్ఐ 8712656374, గంభీరావుపేట ఎస్ఐ 8712656375, వీర్నపల్లి ఎస్ఐ 8712656376, డీఎస్పీ వేములవాడ 8712656412, వేములవాడ టౌన్ సీఐ 8712656413, ఎస్ఐ-1 వేములవాడ టౌన్ 8712656414, ఎస్ఐ-2 వేములవాడ టౌన్ 8712656415, వేములవాడ రూరల్ సర్కిల్ సిఐ 8712656416, వేములవాడ రూరల్ ఎస్ఐ 8712656417, బోయినపల్లి ఎస్ఐ 8712656418, చందుర్తి సర్కిల్ సిఐ 8712656419, చందుర్తి ఎస్ఐ 8712656420, కోనరావుపేట ఎస్ఐ 8712656421, రుద్రంగి 8712656422, షీ టీమ్ 8712656425.

## చందుర్తి పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ మార్పు

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో ఫోన్ నెంబర్ మార్చినట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. ఇంతకుముందు 9440795170 ఫోన్ అందుబాటులో ఉండేదని ప్రస్తుతం జిల్లా పోలీసు అధికారులు చందుర్తి పోలీస్ స్టేషన్‌కు నూతన సిమ్ ఇవ్వడం జరిగిందన్నారు. నూతన ఫోన్ నెంబర్ 8712656420 మంగళవారం నుండి అందుబాటులో ఉంటుందన్నారు. మండల ప్రజలు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్ నివాసంలో సోమవారం స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 38వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజన్నను దర్శించుకున్న స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ జిఎం ప్రశాంతి

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని తెలంగాణ స్టేట్ మినరల్




డెవలప్మెంట్ కార్పోరేషన్ జిఎం ప్రశాంతి సోమవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి లడ్డూ ప్రసాదం అందజేశారు.

## భారత్ జోడో యాత్రలో పాల్గొన్న ఆది కార్తీక్

**వేములవాడ, ప్రభాతవార్త :**

షాద్‌నగర్‌లోని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో వేములవాడ



కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తీక్ పాల్గొన్నారు. ఆయనతో పాటు వేములవాడ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, సాగర్, రాఖీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాస రచనలో ప్రతిభ చూపిన వేములవాడ రూరల్ కానిస్టేబుల్ రాజశేఖర్

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా



జిల్లా పోలీసులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ రాజశేఖర్‌కు జిల్లా స్థాయిలో మూడవ బహుమతి వచ్చింది. ఈ సందర్భంగా రాజశేఖర్‌కు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌ను రూరల్ సీఐ భన్సీలాల్, ఎస్ఐ నాగరాజు అభినందించారు.

## ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

**ముత్తారం, ప్రభాతవార్త.**

ప్రధానిగా ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ముత్తారం మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం అన్నారు. సోమవారం ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతిని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఇందిరా గాంధీ చూపిన మార్గంలో ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, సీనియర్ నాయకులు బక్కతట్ల కుమార్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ కుమార్, వార్డు సభ్యులు రాములు తదితరులున్నారు.



## ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

**ముత్తారం, ప్రభాతవార్త.**

మునుగోడు ఉప ఎన్ని ప్రచారంలో సోమవారం ముత్తారం మండల



కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి పాల్గొన్నారు. ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న మర్రిగూడ మండల కేంద్రంలో వారితో కలిసి ప్రచారం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, కాంగ్రెస్‌తోనే జనరంజకమైన పాలన సాధ్యమని ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి**

**వీణవంక, ప్రభాత వార్త:**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం విక్రయించాలని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి, పాక్స్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్‌లు అన్నారు. సోమవారం ప్రాథమిక సహకార సంఘ ఆధ్వర్యంలో మండలంలోని వల్భాపూర్, నర్సింగాపూర్, రెడ్డిపల్లి, ఘన్ముకులతో పాటు తదితర గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారీల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ ధరను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సర్పంచులు గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, పోతుల నర్సయ్య, సునీత మల్లారెడ్డి, కాంతారెడ్డి, ఎంపిటిసిలు ఒడ్డేపల్లి లక్ష్మి భూమయ్య, సంజీవ రెడ్డి, వీరారెడ్డితో పాటు డైరెక్టర్లు కావ్య శ్రీనివాస్ రెడ్డి, సమ్మిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, రాములు, మధుసూదన్ రెడ్డితో పాటు వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి





**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు అదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 43 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి సదరు వివరాలను అన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్,ఖీమ్యానాయక్, అర్‌డివో శ్రీనివాస్ రావు,పవన్‌కుమార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ప్రజావాణికి 18 ధరఖాస్తులు - జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఐఎంఏ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 18 మంది ప్రజల సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులను అదనపు కలెక్టర్లు బిఎస్.లత,అరుణశ్రీలతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ప్రజల నుండి అందిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధ్యానతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్.లత, అరుణశ్రీ, జగిత్యాల ఆర్‌డివోలు మాధురి,వినోద్‌కుమార్,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోళ్ళవాగు అరగుండాల ప్రాజెక్టు పనులు పునర్నిర్మాణం చేయాలి

**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ధరఖాస్తు అందించిన బీర్‌పూర్ మండల కాంగ్రెస్ నాయకులు**



**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో రోళ్లవాగు ప్రాజెక్టును పునర్నిర్మాణం చేయాలని ధరఖాస్తు ద్వారా జిల్లా కలెక్టర్ జి.రవికి తెలియజేశారు.2022 జూలై 08 రోజున భారీ వర్షాలకు రోళ్ళవాగు ప్రాజెక్టుకు గండిపడి తెగిపోయిందని,అప్పటి రోజున రోళ్లవాగు ప్రాజెక్టులోని నీరు అరగుండల ప్రాజెక్టుకు వెళ్లి అరగుండల ప్రాజెక్టు కింద దాదాపు 8 వేల ఎకరాల భూములలో ఇసుక మేటలుఏ పెట్టాయని, కరెంటు మోటర్లు ట్రాన్స్పార్మర్లు కొట్టుకుపోయాయని, రైతులకు చాలా నష్టం జరిగిందని,ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు 6 వేల ఎకరాల భూములు బీడుగా మారాయని,బీర్‌పూర్ మండల గ్రామాలల్లో,ధర్మపురి మండలంలోని దాదాపు 10 వేల ఎకరాల భూమి బీడుగా మారిందని, కావున ఈ రబీ పంటకు సాగునీరు అందేటట్టు చర్యలు తీసుకోవాలని,అందుకు పనులను వేగవంతంగా మరమ్మత్తులు పూర్తి చేయాలని వినతి ప్రతం ద్వారా కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పాత పద్మరమేష్, ఎంపిపి రమేష్,వైస్ ఎంపిపి బల్మూరి లక్ష్మణారావు, ఎంపిటిసి ఆడెపు మల్లేశ్వరితిరుపతి, తుంగూరు సర్పంచ్ శ్రీమతిజితేంధర్, సుభాష్‌లు పాల్గొన్నారు.

# చికిత్స కన్న నివారణ ముఖ్యం

**- పశు పోషకులు విధిగా తమ పశువులకు - ముద్ద చర్మ వ్యాధి టీకాలు వేయించుకోవాలి**
**- పశు వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి - జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** చికిత్స కన్న నివారణ ముఖ్యమని,పశు పోషకులు విధిగా తమ పశువులకు ముద్ద చర్మ వ్యాధి టీకాలు వేయించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ముద్దచర్మ వ్యాధి పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్.అనంతరం మాట్లాడుతూ దేశంలో అనేక రాష్ట్రాలలో ప్రబలుతున్న ముద్ద చర్మ వ్యాధి మన జిల్లాలో కూడా ఇప్పటి వరకు 18 గ్రామాల్లో ఇట్టి వ్యాధిని గోజాతిలో గమనించడం జరిగింది.దీనిని నివారించుటకు జిల్లాలో అన్ని పశువులకు గోజాతి,గేదె జాతి పశువులకు టీకా వేయడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు.వైరస్ వల్లసోకే ముద్ద చర్మ వ్యాధి క్రిమి,కీటకాల వల్ల ఒక పశువు నుండి మరొక పశువుకు సోకుంతుంది.ఈ వ్యాధి వల్ల అనేక పశువులతో వ్యాధి కనిపించినను మరణాల శాతం తక్కువగా ఉంటుంది,కాని పశువుల యొక్క ఉత్పాదకత తగ్గి,వాటిలో వందత్వము వ్యాప్తిస్తుంది.ఈ వ్యాధి రాక ముందే టీకాలు వేయించడం ఉత్తమం.వ్యాధికి చికిత్స లేదు.కావున జిల్లాలో పశుపోషకులు అందరూ తమవిధిగా తమ పశువులకు వెటర్నరి సిబ్బందిచే ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,జిల్లా అధికారుల సమక్షంలో ముద్ద చర్మ వ్యాధిపై అవగాహన కల్పించడానికి,తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపే కరపత్రికను ఆవిష్కరిస్తూ పశు పోషకులు వ్యాధి సోకిన పశువులకు మందలోకి పంపించకుండా వాటిని వేరు చేస్తూ ప్రత్యేక చికిత్స అందించాలని,మిగిత పశువులకు ఖచ్చితంగా టీకాలు వేయించుకోవాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు బిఎస్.లత,అరుణశ్రీలతో జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖ అధికారి డా.టి.గోపాల కృష్ణమూర్తి,సహాయ సంచాలకులు డా.భోనగిరి నరేష్ పాల్గొన్నారు.

# రామగుండం కమీషనరేట్ పరిధిలో నిషేదాజ్ఞల కొనసాగింపు

**- పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేదాజ్ఞలు కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఈ నెల 1 నుంచి 30 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితిని మరింత పొడగించే అవకాశం ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.



# ఆర్జీ3లో 60శాతం, ఏపిఎలో 77శాతం బొగ్గు ఉత్పత్తి:ఆర్జీ3,ఏపిఎ జీయంలు

**రామగిరి, అక్టోబర్31, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఆర్జీ3లో ఏరియాలో అక్టోబర్ నెలలో 60శాతం, ఏపిఎలో 77శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు జీయంలు తన్నీరు వెంకటేశ్వరరావు, ఎన్‌వికె శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 జనరల్ మేనేజర్ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్జీ3, ఏపిఎ జీయంలు మాట్లాడుతూ అక్టోబర్ నెలలో బొగ్గు ఉత్పత్తిలో ఓసిపి1కి నిర్ధేశించిన 3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 2.48లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 83శాతం నమోదైదని, అలాగే ఓసిపి2కి నిర్ధేశించిన 2.80లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 1.01లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 36శాతం నమోదై మొత్తం ఆర్జీ3 ఏరియా అక్టోబర్ నెలలో 5.80లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 3.49లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 60శాతం నమోదైందని పేర్కొన్నారు. అలాగే అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టులో 1.76లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 1.36లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 77శాతం నమోదైదన్నారు. అలాగే ఓబి తొలగింపులో భాగంగా కంపెనీ షవల్స్, ఓసిపి1,2లోని ప్రైవేట్ కంపెనీల్లో మొత్తం 52.50లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 42.97లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 82శాతం నమోదైందన్నారు. అదే విధంగా ఈ నెలలో 5.27లక్షల టన్నుల బొగ్గు రోడ్డు మార్గాన రవాణా చేయడం జరిగిందని పేర్కొన్నారు. అయితే అనుకున్న లక్ష్యం చేరుకొవడంలో వెనుకబడటం చాలా బాధాకరమని అన్నారు. దీనికి నీటిని తొడటంలో ఏర్పాడిన సమస్యలని తెలిపారు. రాబోయ్యే రోజుల్లో వెనుకంజలో ఉన్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంకు సిద్ధమైతున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా సంస్థ విస్తరణలో భాగంగా అక్కెపల్లి, తుర్కపల్లి సేకరించిన గ్రామాలకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ డబ్బులు రూ.63 కోట్లను డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా గత సంవత్సరం కంటే ప్రస్తుతం ఏపిఎలో ఉత్పత్తి పెరిగిందని అన్నారు. అదే విధంగా డిజియంఎస్ నుంచి 1.5 కిమీటర్ల మేర లాంగ్‌వాల్‌కు అనుమతులు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు ఏపిఎ ఎస్‌ఓటూ జీయం భైద్య, ఫైనాన్స్ ఏజీయం శ్రీనివాసులు, ఐఈడి డిజియం చంద్రశేఖర్, పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, సివిల్ ఎస్‌ఈ పద్మరాజు, సీనియర్ ఎస్టేట్ అధికారి ఐల్లయ్య, డివైపిఎం కావురి మారుతి, జీయం కోఆర్డినేటర్ లక్ష్మణ్, తదితరులున్నారు.





# బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రజాదివస్

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రజాదివస్ కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. అందులో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్‌లో ప్రజల వద్ద నుండి 15 ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని, బాధితులకు సత్వర న్యాయం చేస్తామన్నారు. ఫిర్యాదులు పెండింగ్‌లో పడకుండా ఫిర్యాదిదారులతో నేరుగా మాట్లాడి చట్ట ప్రకారం సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. సివిల్ సమస్యలు కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించడం జరిగిందని అన్నారు. భూమిని నమోదు చేయమని లేదా పౌర వివాదాలకు పాల్పడాలని మరియు పరిష్కారాలు చేయమని పౌరులను ఎవరైనా బెదిరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇలాంటి సంఘటనలకు సంబంధించి ప్రజలు మా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చున్నారు. సివిల్ తగాదాల్లో ఏ అధికారి కూడా తలదూర్చకూడదని ఏ అధికారి అయినా సివిల్ తగాదాల్లో తలదూర్చి ఇబ్బందికి గురిచేస్తే నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.